

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపసభాపతి

'మనం' దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి

- అవిష్కరణలో ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి

వివరాలు 2లో ...



మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం | 4 | జనవరి | 2018 పేజీలు : 16

రైతుల త్యాగాలు వెలకట్టలేనివి

- నిర్వాసితులకు న్యాయం చేస్తాం
- గంటన్నరలో సఫలమైన చర్యలు
- భూములిచ్చేందుకు మూడు గ్రామాల రైతుల అంగీకారం



మాట్లాడుతున్న సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

సిద్దిపేట, జనవరి 03, మనం న్యూస్ ప్రతినిధిః- రిజర్వాయర్ల ఖిల్లాగా మార్చేందుకు సిద్దిపేట జిల్లాలో ప్రాజెక్టులు, కాలువల నిర్మాణాలకు భూములిచ్చేందుకు ముందుకు వస్తున్న రైతుల త్యాగాలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి అన్నారు. ప్రాజెక్టుల, కాలువల నిర్మాణాల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా భూములను సేకరించటం జరుగుతుందని,ఇందుకు పెద్ద మనస్సుతో అర్థం చేసుకుని భూములిస్తున్న అన్నదాతలకు ఎంత చేసినా తక్కువేనన్నారు. భూముల సేకరణలో స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న రైతులందికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వ ఆదేశానుసారం మీకు అండగా తానుంటానంటూ భరోసా ఇచ్చారు జిల్లా కలెక్టర్. బుధవారం నాడు జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు అంతగిరి రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా 10వ ప్యాకేజీ కెనాల్, డీ-7 డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణం నిమిత్తం 46 ఎకరాల భూమి అవసరం కాగా ఇందుకోసం బెజ్జంకి మండలంలోని మూడు గ్రామాలైన గుండారం, కల్లేపల్లి, వడ్లూరి బేగంపేట గ్రామాలకు చెందిన రైతులతో స్థానిక కలెక్టరేట్ సమీక్షా సమావేశ మందిరంలో మిగతా 2లో..

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి

వివరాలు 6లో ...



మాట్లాడుతున్న డిప్యూటి స్పీకర్

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

- ఆసుపత్రి పాత భవనాన్ని సందర్శించిన సంగారెడ్డి కలెక్టర్ మాణిక్‌రాజ్ కణ్ణన్

వివరాలు 15లో ...

ఎదులపల్లి - సమస్యల లొల్లి

- ఇంటింటికీ మరుగుదొడ్డి ఆదర్శ గ్రామంగా పురస్కారం !
- సమస్యలకు నిలయం ఏదులపల్లి
- కనిపించని పల్లెవెలుగు
- గ్రామంలో అభివృద్ధి శూన్యం
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు
- ప్లాటు కేటాయించి... ఇళ్ళు నిర్మించని వైనం



ఎదులపల్లి గ్రామ పంచాయితీ సూచిక బోర్డు



నిర్మించిన మరుగుదొడ్లు



ఉప్పులింగాపూర్ - ఎదులపల్లి కి వెళ్ళే రోడ్డు దుస్థితి

వెల్దుర్తి , జనవరి 3 , మనం న్యూస్ : మైనర్ పంచాయితీ కావడంతో అటు అధికారులు ,ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు కూడా చేపట్టడం లేదని చెబుతున్నారు. మండల కేంద్రానికి వెళ్ళాలన్న రహదారి సధుపాయం లేదని కాలినడకన వేళ్ళాల్సి వస్తుందని మండి పడుతున్నారు. రెండున్నర దశాబ్దాలుగా తిరిగిన బస్సు రోడ్డు బాగాలేదని సర్వీసు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామ అభివృద్దిపై దృష్టిని సారించాలని వేడుకుంటున్నారు. మండ లంలోని ఏదులపల్లి గ్రామం మండలంలోని అతి చిన్న గ్రామ పంచాయితీ. ఈ గ్రామంలో 196 ఇళ్ళు ఉన్నాయి.842 మంది జనాభ పురుషులు ఈ గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు ఉన్నాయి. పూరి గుడిసేలో నివసించే వారు సైతం వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకున్నారు.ఉప్పులింగాపూర్ గ్రామం నుండి ఏదులపల్లి గ్రామం మీదుగా బండపోసన్‌పల్లి మిగతా 2లో..

గౌడన్నను పరామర్శించిన మండల నాయకులు



తిరుపతిగౌడ్‌ను పరామర్శిస్తున్న గౌడ సంఘం నాయకులు

కొమురవెల్లి, జనవరి 3, మనం న్యూస్: కొమురవెల్లి మండల గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం గురువారం రోజున మండలంలో మర్రిముచ్చాల గ్రామానికి చెందిన పుల్లం తిరుపతిగౌడ్ తాటిచెట్టుపై నుండి జారి తీవ్ర గాయాలైన పుల్లం తిరుపతిగౌడ్‌ను మండల నాయకులు పరామర్శించారు. గత సంవత్సరం డిసెంబర్ 26న సాయంత్రం రోజులాగే ఇంట్లో నుండి వెళ్ళిన తిరుపతిగౌడ్ తాటిచెట్టు ఎక్కి దిగుతున్న సమయంలో చేయి జారి పై నుండి మోపుతోపాటు కిందికి జారడం వలన కాళ్లు, చేతులు, పొట్ట భాగంలో తీవ్రంగా గాయాలు కాగా జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేసినప్పటికీ వైద్యులు తెలిపిన మేరకు ఆరు నెలల వరకు ఎలాంటి పని చేయరాదని సూచించారు. ఆయనకు తాటిచెట్టు ఎక్కితేకానీ పొట్టగడవని పరిస్థితి ఉన్నందున అతన్ని ఎలాగైనా ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆబ్కారీ శాఖ మంత్రి పద్మారావును మండల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ముత్యం నర్సింలు, మండల అధ్యక్షులు మేరుగు కృష్ణ, ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి రాజు, కొయ్యడ శ్రీనివాస్, పుల్లం బిక్షపతి, బుడిగె గురువయ్య, పచ్చిమడ్ల స్వామి, బత్తిని నర్సింలు పాల్గొన్నారు.


ప్రజలకు చెందాల్సిన భూమిని ఓ కుటుంబానికి ఇవ్వడం అన్యాయం



వినతి పత్రం అందిస్తున్న ఊట్ల గ్రామస్థులు

జిన్నారం న్యూస్ (03 మనం న్యూస్) : జిన్నారం మండలం ఊట్ల గ్రామానికి చెందిన పలువురు ఎమ్మార్వోను కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా స్థానికులు నర్సింహులు, దేవేందర్, రాజులు మాట్లాడుతూ తమ గ్రామం సర్వేనెంబర్ 859లో ఉన్న 13.29 ఎకరాల భూమిని ప్రభుత్వం పంచిందని, లబ్దిదారుల వద్ద పాసుపుస్తకాలు, పహణీలు కూడా ఉన్నాయని తెలిపారు. అయితే ఇటీవల దాది దుర్గమ్మ అనే మహిళకు ఇదే సర్వే నెంబర్ భూమిలో 1.10 ఎకరాలకు అధికారులు పాసుపుస్తకాలు, పహణీలు మంజూరు చేశారని తెలిపారు. ఇది చాలా అన్యాయమని, దీనిపై ఎమ్మార్వో విచారణ జరిపి నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగే విధంగా చూడాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఊట్ల గ్రామస్థులు పాల్గొన్నారు

ఘనంగా ఆల్ ఇండియా యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరించిన జనరల్ సెక్రటరీ

పటాన్ చెరు న్యూస్ (03 మనం న్యూస్) : పటాన్ చెరు పట్టణంలో ఆల్ ఇండియా యాదవ మహా సభ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ జనరల్ సెక్రటరీ ఆర్.లక్ష్మయ్య యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవులంతా ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నూతన క్యాలెండర్ రూపొందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యాదవుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించేందుకు యాదవ మహా సబ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ మహసభ నాయకులు బాబురావు, రమేష్ యాదవ్, యశ్వంత రాజ్ యాదవ్, రాజేష్ యాదవ్ పాల్గొన్నారు


ఏదులపల్లి - సమస్యల లొల్లి ?

మొదటి పేజీ తరువాయి

వరకు నాలుగున్నర కిలోమీటర్లు 25 ఏళ్ళుగా రోడ్డు బాగాలేకపోయిన ఆర్టిసి బస్సులు తిరిగేది.కాని రోడ్డు బాగాలేదనే సాకుతో ఏడాదికి పైగా బస్సు సర్వీస్సు నిలిపివేశారు.ఫలితంగా ఇటు మండల కేంద్రమైన వెల్దుర్తికి 8 కి.మి , అటు బండపోసన్‌పల్లికి వెళ్ళాలంటే 3 కి.మి కాలినడకన వెళ్ళాల్సిందే. ఈ విషయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇక 2006లో అప్పటి ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదల కోసం ఇళ్ళు నిర్మించేందుకు మూడున్నర ఎకరాల స్థలం కొనుగోలు చేసి వారికి పత్రాలు కూడా ఇచ్చారు.12 ఏళ్ళు గడిచాయి ఇప్పటి వరకు ఇళ్ల నిర్మించక పోవడంతో పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.త్వరగా నిర్మాణం చేపట్టాలని వేడుకుంటున్నారు.అలాగే మౌళిక వసతులు కూడా సరిగ్గా లేవని సిసి రోడ్డు , మురుగు కాలువలు నిర్మించాలని కోరుతున్నారు.ఇక గ్రామంలో హరితహారం కార్యక్రమం శ్రద్దగా నిర్వహిస్తున్నారు.గ్రామంలో మొక్కల పెంపకం విరివిగా చేపట్టారు.

కాలినడకన వెళ్తున్నాం

మహిపాల్ (వెల్దుర్తి పాఠశాల విద్యార్థి)



విద్యార్థి మహిపాల్

మా గ్రామం ఏదులపల్లి. ఏడాది నుండి బస్సు రావడంలేదు.గ్రామం నుండి 8 కిలోమీటర్ల దూరం ఉన్న వెల్దుర్తికి 30 మంది , 3 కి.మి దూరంలో ఉన్న బండపోసన్‌పల్లికి 35 మందిమి వెళ్తున్నాము.తక్షణమే బస్సు సర్వీసు పునరుద్దరించాలి.విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి.

పూరి గుడిసేలలోనే జీవనం

మల్లయ్య (గ్రామం.ఏదులపల్లి)

12 ఏళ్ళ క్రితం ఇళ్ళు లేని వారికి ఇళ్ళు నిర్మించి ఇస్తామని స్థలాలు మంజూరు చేశారు.ఇప్పటి వరకు ఇళ్ళు నిర్మించలేదు.గుడిసెలలోనే కాలం వెల్లదీస్తున్నాం.ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించాలి.అలాగే మురుగు కాలువలు , సిసి రోడ్లు నిర్మించాలి.

ఎమ్మెల్యే దృష్టి సారించాలి

పద్మ (ఏదులపల్లి సర్పంచ్)

మా గ్రామంపై ఎమ్మెల్యే మదన్ రెడ్డి దృష్టి సారించి నిలిపిపోయిన ఉప్పులింగాపూర్ తాండా , బండపోసన్‌పల్లి బీటి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి.అభివృద్దికి సరిపడ నిధులు మంజూరు చేసి పూర్తి స్థాయిలో సిసి రోడ్లు ,మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలని కోరుతున్నాం.

రైతుల త్యాగాలు వెలకట్టలేనివి

మొదటి పేజీ తరువాయి

సుదీర్ఘంగా చర్చించటంతో భూములిచ్చేందుకు రైతులు అంగీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మిరిచ్చే భూముల ద్వారా 4 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, కేవలం గంటన్నరసమయంలోప్రభుత్వ ఉద్దేశ్యం, ఇతర ప్రాంతాల రైతుల క్షేమాన్ని కాంక్షించి భూములిచ్చేందుకు అంగీకరించినందుకు గానూ దన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖామంత్రి తన్నీరు హరీష్‌రావులు ప్రాతినిథ్యం వహిస్తున్న జిల్లా సిద్దిపేట కావటంతో రైతుల శ్రేయస్సును కాంక్షించి సాగునీటి రిజర్వాయర్లకు అధికప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విధి విధానాలకు అనుగుణంగా చట్టాలకు లోబడి భూసేకరణ చేస్తున్నామని, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమాలకు రైతులు సహకరిస్తున్నారన్నారు. జిల్లాలోని 400 గ్రామాలకు గానూ 270 గ్రామాల్లో జలాశయాల నిర్మాణాల నిమిత్తం భూములను సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు 40 వేల ఎకరాల భూములను సేకరించామని, మరో 10,530 ఎకరాల భూములను సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలకు భూమిచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న రైతులకు న్యాయం చేస్తామన్నారు.

స్వయానా తాను కూడా రైతు బిడ్డనే అయినందున భూములంటే రైతులకుండే అనుబంధం తనకు తెలుసునని, అందుకోసమే ఒప్పించి, మెప్పించిన అనంతరమే భూములను సేకరిస్తున్నామని జిల్లా కలెక్టర్



చర్చల్లో పాల్గొన్న ఆయా గ్రామాల రైతులు

అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాల కోసం కొంతమంది రైతులకు సంబంధించిన భూములు కోల్పోతున్నప్పటికి దీర్ఘకాలికంగా ఎంతోమంది రైతులకు , ఈ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. భూమిలిచ్చేందుకు ముందుకు వచ్చిన రైతులకు వారం రోజుల్లోపు సంబంధిత చెక్కులను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ పద్మాకర్, బెజ్జంకి తహసీల్దార్ శ్రీనివాస్, గుండారం , కల్లెపల్లి,వడ్లూరి బేగంపేట గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మనం దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి

మెదక్ , జనవరి 3 , మనం బ్యూరో , సమాజానికి , ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్నటువంటి మనం దినపత్రిక దినదినాభివృద్ది చెందాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.బుదవారం మెదక్‌లో మనం దినపత్రిక కాలమాణినిని మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయికి చేరేలా పత్రికలు , వాటి కథనాలు ఉపయోగ పడాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నిరుపేదలందరికి సమన్యాయం చేసే విధంగా సిఎం కేసిఆర్ ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్నారని వాటిని వారికి అందే విధంగా పాత్రికేయ రంగం సహకరించాలని కోరారు.రైతాంగానికి నిరంతర విద్యుత్తును అందించిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని స్పష్టం చేశారు.దేశ చరిత్రలో చేయనటువంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు , వైస్ చైర్మన్ రాగి అశోక్ , ఏడుపాయల దేవస్థాన కమిటి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , కౌన్సిలర్లు ఆర్‌కె శ్రీను , మాయమల్లేశ్ , అహ్మద్ , చంద్రకళ , సులోచన , విజయలక్ష్మి , అరవింద్ గౌడ్ , జిల్లా ప్రెస్‌క్లబ్ బాధ్యులు కంది శ్రీనివాస్



ఉప సభాపతికి పుష్పగుచ్చం అందిస్తున్న దృశ్యం

రెడ్డి , శంకర్ దయాల్ చారి ,శ్రీదర్ , సురేందర్ రెడ్డి , నర్సింహ చారి , శేఖర్ , సంగ శ్రీకాంత్ , మనం పాత్రికేయులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న దృశ్యం



ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న దృశ్యం

మెదక్, జనవరి 3, మనం న్యూస్ : తూప్రాన్‌లో ఈ రోజు బి.సి.స ంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో క్రాంతి జ్యోతి సావిత్రి భాయి పూలే..187 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి చేసిన సేవల ను కొనియాడారు. మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయు రాలు సావిత్రి బాయి అని మహిళలు చదువుల్లో రాణించేందుకు ఆమె ఎంతో కృషి చేశారన్నారు. ఆమె చూపిన బాటలో నడుచుకోవాలని సూచించారు. అనంత రం ఇంఛార్జ్ ప్రిన్సిపల్ శ్రీదేవిని సన్మానించారు. ఈకార్యక్రమంలో బి.సి.స ంక్షేమ సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్, తెరాస నాయకులు వార్డు సభ్యులు కొట్టంల ఉపేందర్, టిఆర్ఎస్ జిల్లా నాయ కులు సిందే చంద్రం,వెంకటేష్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో దళితులపై దాడి అమానుషం

- అంబేద్కర్ సేవాసమితి

- దళితులపై దాడికి ఖండన

- దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న అంబేద్కర్ సేవా సమితి నాయకులు

పటాన్ చెరు న్యూస్ (03 మనం న్యూస్) ః పటాన్ చెరు పట్టణంలో అంబేద్కర్ సేవా సమితి నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేకర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో భీమ్ కరేగావ్ పోరాటానికి 200 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమాల్లో అల్లర్లు చెలరేగాయని అన్నారు. ఈ అల్లర్లలో 28ఏళ్ల యువకుడు మృతి చెందాడని, ఈ హింసాత్మక ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బారతీయ జనతా పార్టీ దళితులకు అండగా ఉంటామని చెబుతూనే దాడులకు పాల్పడుతుండటం శోచనీయమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71ఏళ్లు గడుస్తున్నా దళితులు, బహుజనులకు రక్షణలేకుండా పోయిందని మండిపడ్డారు. ఈ తరహా ఘటనలు పునరావృతమైతే అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ధీటుగా ఎదుర్కొంటామని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశంలో హింసను అణిచివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి నాయకులు రాథోడ్, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

సావిత్రిబాపూలే సేవలు ఎనలేనివి

- వైసిపి నేతలు



పూలేకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం



సావిత్రిబాయిపూలే నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ



సావిత్రిబాయిపూలేకు నివాళులు అర్పిస్తున్న నేతలు

రామచంద్రాపురం న్యూస్ (03 మనం న్యూస్) ః రామచంద్రాపురం మండలంలోని భారతినగర్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయ్పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ స్థానికంగా ఏర్పాటు చేసిన సావిత్రిబాయ్పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలో జన్మించిన సావిత్రిబాయ్పూలే తన 9వ ఏటే జ్యోతిరావ్ పూలేను వివాహం చేసుకున్నారని తెలిపారు. తన భర్త జ్యోతిరావ్ పూలే ప్రోత్సాహంతో, సావిత్రి బాయ్పూలే ఎన్నో సంస్కరణలు చేపట్టారని తెలిపారు. బాలికల విద్యాకు కృషి చేశారని, పాఠశాలలు ఏర్పాటు చేశారని, సమాజంలో ఉన్న అసమానతలు రూపుమాపేందుకు తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. విద్యాతోనే మహిళా అభివృద్ధి సాధ్యమని ప్రగాఢంగా నమ్మి, అందుకోసం తన జీవితాన్ని దారపోసిన మహోన్నతురాలు సావిత్రిబాయ్ అని చెప్పారు. తన భర్త చనిపోయిన తరువాత ఆయన చితికి తనే స్వయంగా నిప్పుపెట్టి, దేశ చరిత్రలో ఓ నూతన అధ్యాయానికి నాందిపలికారని కొనియాడారు. అటువంటి మనీయురాలు సావిత్రిబాయ్పూలే సేవలు మరువలేనివని, ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇటీవల కాలంలో హిందూ గ్రూప్ నిర్వహించిన ఎంగ్ వరల్ పెయింటింగ్ కాంపిటీషన్స్ 2017లో విద్యాభారతి స్కూల్లో చదువుతున్న చిన్నారి సౌమ్యతన సత్తాను చాటి కాన్సులేషన్ బహుమతిని అందుకున్నారని, సావిత్రిబాయ్పూలే జయంతి సందర్భంగా చిన్నారి సౌమ్యను కూడా ఘనంగా సత్కరిస్తున్నట్లు తెలిపారు. చిన్నారి సౌమ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రసూల్ బాయ్, మహ్మద్, ప్రకాష్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

రామచంద్రాపురం న్యూస్ (03 మనం న్యూస్) ః రామచంద్రాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో సంఘ సంస్కర్త సావిత్రిబాయ్పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఎమ్పిపి యాదగిరి యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయ్పూలేవిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్పిపి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ తన 9వ ఏటే జ్యోతిరావ్ పూలేను వివాహం చేసుకున్న సావిత్రి బాయ్పూలే ఎన్నో సంస్కరణలు చేపట్టారని తెలిపారు. బాలికల విద్యాకు కృషి చేశారని, పాఠశాలలు ఏర్పాటు చేశారని, సమాజంలో ఉన్న అసమానతలు రూపుమాపేందుకు తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. విద్యాతోనే మహిళా అభివృద్ధి సాధ్యమని ప్రగాఢంగా నమ్మి, అందుకోసం తన జీవితాన్ని దారపోసిన మహోన్నతురాలు సావిత్రిబాయ్ అని చెప్పారు. ఆమె సేవలు మరువలేనివని, ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్పిడిఓ సుధీర్, వైస్ ఎమ్పిపి ప్రబాకర్, ఎమ్పిటిసి యాదగిరి, ఎమ్ఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది మల్లిఖార్జున, జయవతి తదితరులు పాల్గొన్నారు

జిన్నారం న్యూస్ (03 మనం న్యూస్) ః జిన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే 187 వ జయంతి ఘనంగా జరిగింది. బీఎస్పీ పార్టీ మరియు అల్ ఇండియా సమత సైనిక్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా తొలత కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆమె మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని, బాలికల విద్యను ప్రోత్సాహించారని, సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపేందుకు పోరాటం జరిపారని తెలిపారు. విద్య, వైద్యం, సామాజిక సేవల్లో పూలే దంపతులు చిరస్థాయిగా నిలిచి చరిత్రకెక్కరన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు గ్యానమాల, రాణి, బాస్కర్, అంబదాస్, ప్రవీణ్, వినయ్, సాయిరెడ్డి, శ్రీకాంత్, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు


18న గీతంలో రీసెర్చ్ మెథడాలజీపై వికాస కార్యక్రమం

పటాన్ చెరు న్యూస్ (03 మనం న్యూస్) ః పటాన్ చెరు పరిధిలోని గీతం విశ్వవిద్యాలయంలో ఈ నెల 18, 19 తేదిల్లో రెండు రోజులపాటూ రీసెర్చ్ మెథడాలజీపై వికాస కార్యక్రమం జరగనుంది. జీహెచ్బీఎస్ డీన్ అండ్ డైరక్టర్ ప్రొఫెసర్ లక్ష్మణ్కుమార్ ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజులపాటూ జరిగే ఈ కార్యక్రమంలో డైటా సైన్స్ ప్రాథమిక, అత్యాధునిక నైపుణ్యాలను విద్యార్థులకు వివరిస్తారని తెలిపారు. సిద్ధాంత వ్యాసం రాస్తున్న పరిశోధక విద్యార్థులు డేటాను విశ్లేషించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. విశ్లేషించే మార్గాలు, నాణ్యమైన పరిశోధనలను అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పరిశోధనలు చేయాలనే ఆసక్తి ఉన్న వారు ఈ వికాస కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు

ఎల్లమ్మ ఆలయానికి లక్షా 1.50లక్షలు విరాళం

విరాళం అందించిన కాటా శ్రీనివాస్ గౌడ్

అభినందించి అండూర్ గ్రామ పెద్దలు



గ్రామ పెద్దలతో కాటా శ్రీనివాస్ గౌడ్

జిన్నారం న్యూస్ (03 మనం న్యూస్) ః జిన్నారం మండలంలోని అండూర్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి నూతన ఆలయం నిర్మించనున్నారు. దీ నికి సంబంధించి సర్పంచ్ల ఫోరం అధ్య క్షులు, అమీన్పూర్ సర్పంచ్ కాటా శ్రీనివాస్ గౌడ్ తన వంతుగా అమ్మ వారి ఆలయనిర్మాణానికి లక్షా 50వేల రూపాయలను విరాళంగా అందించ నున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అండూర్ గ్రామంలో ఎల్లమ్మ ఆలయం నిర్మించడం చాలా సంతోషకరమని అన్నారు. ఆలయానికి తన వంతు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కాటా శ్రీనివాస్గౌడ్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సురేష్, రాజు, గ్రామ పెద్దలు, కెవిస్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మునిపల్లి, జనవరి 3 (మనం న్యూస్): మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆమె సేవలు కొనియాడారు.



దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయి పూలే మహిళా ఉపాధ్యాయురాళ్లకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, మధురిమ, ప్రీతి, రచన, అర్పియలు పాల్గొన్నారు.

చీలపల్లిలో...



మండలంలోని చీలపల్లి యాపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన పూలే స్త్రీ విద్య కోసం మహిళా హక్కుల కోసం పోరాడుతూ మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని హెచ్ఎం కొనియాడారు. ఈ కార్య క్రమ ంలో విద్యావాలెంటీర్ నవీన్, విద్యార్థులు పాల్గొ న్నారు.

ఖమ్మంపల్లిలో...

మండలంలోని ఖమ్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఖమ్రుద్దీన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆమె చేసిన సేవలు కొనియాడారు.

కంకోల్‌లో...



మండలంలోని కంకోల్ ఉన్నత పాఠశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి జరుపుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడు రమేష్ యాదవ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్యావ్యాప్తికి ఆమె కృషి అమోఘమన్నారు. 18 ఏళ్లకే 52 పాఠశాలలు స్థాపించి మహిళా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ మండల చైర్మెన్ వెంకటేశం యాదవ్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్, జేఏసీ మండల కన్వీనర్ రమేష్ యాదవ్, కొ-కన్వీనర్ సంగమేశ్వర్, సాయి, నరేష్, జగదీశ్, అనిల్ గౌడ్, శేఖర్, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఆర్ పాఠశాలలో...

మండలంలోని బుదేరా చౌరస్తాలో గల ఎస్‌వీఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ మల్లేశ్



ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని జరుపుకున్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత్రి అయిన సావిత్రి బాయి పూలే అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడిన వ్యక్తి అన్నారు. కులమతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించి మహిళలు విద్యలో ముందుండేలా కృషి చేశారన్నారు. 1848 జనవరి 1 పూణెలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించిన ఘనత ఆమెదేనన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి మల్లేశం, సతీష్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునిపల్లిలో....

: జనవరి 3 (మనం న్యూస్): నేటి మహిళా ఉపాధ్యాయులకు స్ఫూర్తి సావిత్రి బాయి పూలేనని టీటీఎఫ్ సంఘం వ్యవస్థాపకుడు, రాష్ట్ర ఉపాధ్యాయ సంపాదకుడు రాములు అన్నారు. బుధవారం మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తా పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీఎఫ్ సంఘం వ్యవస్థాపకుడు రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాటి కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పూలే ఆదర్శనీయమని కొనియాడారు.

పూలేజయంతినాడు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని వచ్చే సంవత్సరం నుండి మహిళా ఉపాధ్యాయులకు టీటీఎఫ్ పక్షాన సన్మాన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామక్రిష్ణ, ఖమ్రుద్దీన్‌లు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం మాదిరిగానే ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఎంచుకొని సన్మానిస్తామని వారు తెలిపారు. అంతకు ముందు టీటీఎఫ్ సంఘం నాయకులు సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాళ్లు సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి శశికళ, జిల్లా అధ్యక్షుడు బీ.



బుదేరా పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మహిళా ఉపాధ్యాయులు సత్యవాణి, అనురాధ, యశోధ, హరిత, పావని, సంగమణి, రుక్మిణి బాయితో పాటు ఉపాధ్యాయులు ప్రవీణ్, ప్రకాష్, గోవర్ధన్, మోహన్, సంతోష్, కిషన్, భూమయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మునిపల్లిలో....



ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్

, జనవరి 3 (మనం న్యూస్): దేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని టీ-మాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రమైన మునిపల్లి పాఠశాలలో విద్యార్థులకు టీ-మాస్ ఆధ్వర్యంలో వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు చదువుపై ఆసక్తి పెరిగేలా ఉపాధ్యాయ వృత్తిలో చే రి వారికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి సావిత్రి బాయి పూలే అన్నారు. అనుకున్న లక్ష్యం పట్టుదలతో సాధించిన ఆమె నేటి మహిళలకు ఆదర్శమని కొనియాడారు. దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతి అధికారికంగా నిర్వహిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం మోడల్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన



సావిత్రి బాయి పూలే జయంతిని జరిపిన విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులతో పాటు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు టీ-మాస్ తరపున రమేష్ గౌడ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, యువజన సంఘాల నాయకులు పరమేశ్వర్, నర్సింలు, బాబు, బక్కన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు

టీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్



గజ్వేల్, జనవరి 3, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ప్రతి కార్యకర్తను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించడం జరుగుతుందని టీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకుడు మాదాసు శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా ఎన్నికైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను టీఆర్ఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను టీఆర్ఎస్ పార్టీ గుర్తిస్తుందని, వారికి పదవులు అప్పగిస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాల్లో వివరించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. ముఖ్యంగా రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ అందించి రైతులను ఆదుకుంటుందని మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, నాయకులు గున్నా రంగారెడ్డి, పాల రమేష్‌గౌడ్, నిజాం, రవిందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రింగురోడ్డు పనులకు సహకరించండి

- ప్రభుత్వ పరంగా భూ నిర్వాసితులను ఆదుకుంటాం
- గడా అధికారి హన్మంతరావు



గజ్వేల్, జనవరి 3, మనం న్యూస్: గజ్వేల్ పట్టణానికి రవాణా సౌకర్యాన్ని మరింత పెంచడం కోసం ప్రభుత్వం రూ. 22 కోట్లతో 23 కి.మీ.ల రింగు రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రింగు రోడ్డు నిర్మాణంలో భూ నిర్వాసితులు నష్టపోకుండా ఎకరానికి రూ. 16 లక్షల చొప్పున నష్ట పరిహారం చెల్లిస్తున్నామని, రింగురోడ్డు చుట్టూ ఉన్న వివిధ గ్రామాల మార్కెట్ ధరలను బట్టి ప్రభుత్వం నష్టపరిహారం అందించడం జరిగిందని గడా అధికారి హన్మంతరావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని ముట్రాజ్‌పల్లి భూ నిర్వాసితులతో బుధవారం రోజు గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రభుత్వం అభి వృద్ధి చేస్తున్న పనుల్లో ప్రజలు నష్ట పోయి ప్రభుత్వానికి సహ కరిస్తున్నారని, భూ నిర్వాసితుల త్యా గం వల్ల భవిష్యత్ తరాల వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గజ్వేల్ పట్టణం అభివృద్ధి చెందుతుందని, సీఎం ఆశించిన విధంగా గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిచెంది దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని గడా అధికారి హన్మంతరావు అన్నారు. రింగు రోడ్డు చుట్టూ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్ రెడ్డి, ఎంఆర్ఓ నిర్మల, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐదు కుటుంబాలకు సత్యసాయి ఆర్థిక సహాయం



మెదక్ , జనవరి 3 , మనం న్యూస్ , ప్రమాదవశాత్తు 5 కుటుంబాల నివాస గృహాలు అగ్నికి ఆహూతి కావడంతో భాదితులకు సత్యసాయి సేవా సమితి ఆద్వర్యంలో బుదవారం నాడు నూతన వస్త్రాలు , ఉలన్ దుప్పట్లు , బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందచేశారు.ఒక్కో కుటుంబానికి 10 కిలోల బియ్యం (అమృత కళశం) , మధ్యాహ్నం భాదితులందరికి అన్నధానం చేపట్టారు. సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు శెరిగే ప్రభాకర్ , కన్వీనర్ వెంకట్ గౌడ్ , పిఆర్ఓ మంగ శంకర్ గౌడ్ , యూత్ ఇంచార్జ్ శివసాయి క్రిష్ణ , భిక్షపతి తదితరులు వారికి అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేవమ్మ , యాకుబ్ , రవిందర్ గౌడ్ , దత్తు , దామరంచ నారగౌడ్‌లు పాల్గోన్నారు.

దళితులపై దాడులు అమానుషం



గజ్వేల్, జనవరి 3, మనం న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత దళితులపై దాడులు అధికమయ్యాయని ఉమ్మడి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు గాలెంక నర్సింలు అన్నారు. బుధవారం నర్సింలు ఆధ్వర్యంలో మాజీ మంత్రులు గీతారెడ్డి, సునీతారెడ్డిలను వారి నివాసంలో కలిసి దళితులపై జరుగుతున్న దాడుల గురించి వివరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు శివకుమార్, బాల్‌చంద్రం తదితరులు పాల్గొన్నారు.



పాండవుల చెరువు సుందరీకరణ

• జనవరి నాటికి 'మిషన్ కాకతీయ ' పనులు పూర్తి • మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ పద్మాకర్

గజ్వేల్, జనవరి 3, మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకం సత్ఫలితాలిస్తుందని చీఫ్ ఇంజనీర్ పద్మాకర్ అన్నారు. బుధవారం రోజు గజ్వేల్ డివిజన్‌లోని ప్రజాప్రతినిదులతో నీటి పారుదల శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న మిషన్ కాకతీయ పనుల ద్వారా గ్రామాల్లో ఉన్న చెరువులు నిండి జలకలను సంతరించుకున్నాయన్నారు. గత ప్రభుత్వాల హయాంలో చెరువులను పట్టించుకోకపోవడంతో చెరువులన్నీ కుంటలుగా మారాయని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మిషన్ కాకతీయ పథకం ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి చెరువుల పూడికతీత, మరమ్మత్తులు చేయడం జరుగుతుందని ఎస్ఈ పద్మాకర్ అన్నారు. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 1700 చెరువులకు రూ. 360 కోట్లు వెచ్చించడం జరిగిందని, 2వ విడతలో 164 చెరువులకు గాను రూ. 130 కోట్లు వెచ్చించడం జరిగిందని, ఈ పనులు 75 శాతం పూర్తయ్యాయని, 3వ విడతలో 1280 చెరువులకుగాను రూ. 180 కోట్లు వెచ్చించడం జరిగిందని, ఇవి 50% పూర్తయ్యాయని, 4వ విడతలో 1600 చెరువులకుగాను 400 కోట్లు వెచ్చించడం జరిగిందని, ఇందులో భాగంగా 373 చెరువులు ప్రతిపాదిస్తే నిధులు మంజూరయ్యాయని వచ్చే జనవరి నాటికి మిషన్ కాకతీడయ పనులు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. అలాగే సిద్దిపేట జిల్లాలో మొదటి విడతలో 851 చెరువులకు రూ. 133 కోట్లు వెచ్చించడం జరిగిందని, 2వ విడతలో 680చెరువులకు రూ. 164 కోట్లు, 3వ విడుతలో 330 చెరువులకు రూ. 132 కోట్లు, 4వ విడతలో భాగంగా 280 చెరువులకు ప్రతిపాదనలు పంపామని, ఈ పనులను జనవరి నాటికి పూర్తిచేస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 45 చెరువులకుగాను రూ. 10 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మిషన్ కాకతీయ చెరువుల్లో నీటిని నింపి గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిశీలిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కోమటిచెరువు మాదిరిగా గజ్వేల్‌లోని పాండవుల చెరువుకు



అభివృద్ధి పనులు పూర్తి చేసి మినీ ట్యాంక్ బండ్‌గా మారుస్తామని, త్వరలోనే పాండవుల చెరువుపై టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డిఈఈ శ్రవణ్, ఏఈ గురు ప్రసాద్, గజ్వేల్ నగర పంచాయతి చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఎంపిపి చిన్న మల్లయ్య, నగర పంచాయతి వైస్ చైర్మన్ అరుణ భూపాల్‌రెడ్డి, జెడ్పిటిసిలు వెంకటేశం గౌడ్, రామచంద్రంతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్‌ల సమస్యలను పరిష్కరిస్తాం

• సిద్దిపేట మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు • సిద్దిపేటలో ల్యాబ్ టెక్నీషియన్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ






సిద్దిపేట టౌన్, జనవరి 3, మనం న్యూస్ః గత ప్రభుత్వాలు ల్యాబ్ టెక్నీషియన్‌లను పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత తెరాస ప్రభుత్వం ల్యాబ్ టెక్నీషియన్‌ల అభివృద్ధి కోసం పాటుపడుతుందని, సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. బుధవారం కుష్టు నివారణ ఆసుపత్రిలో జరిగిన ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన డిఎంహెచ్ఓ డా. అప్పాయమ్మతో కలిసి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్య ఉద్యోగులందరికి పర్మినెంట్ చేసేదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. అయితే కోర్టు కేసులు, కొన్ని అవరోధాలు అడ్డం పడడం వల్ల అది ఇంత వరకు సాధ్యపడలేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఉద్యోగులు ఎంతో కృషి చేశారని, సిద్దిపేటలో మంత్రి చొరవతో ల్యాబ్ టెక్నీషియన్‌లకు సంఘ భవనం ఏర్పాటు చేసే దిశగా చర్చలు జరుపుతామన్నారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డా. ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు పి. విజయభాస్కర్, సెక్రటరీ కోత్వాల్ విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు పబ్బోజు ఆంజనేయులు, ఇసి మెంబర్‌లు శ్యామ్‌కురామ్, తిరుపతిరెడ్డి, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, అనురాధ, భారతి తదితరులు పాల్గొన్నారు.

-సిద్దిపేట మున్సిపాలిటీని సందర్శించిన మంచిర్యాల మున్సిపల్ కమిషనర్


సిద్దిపేట పట్టణం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని మంచిర్యాల కమీషనర్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణాన్ని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజనర్సుతో కలిసి సందర్శించారు. డిఆర్‌సి సెంటర్,మందపల్లి కంపోస్టు యార్డు, వైకుంఠ ధామాలు, స్మృతి వనాలు, కోమటిచెరువు తదితర ప్రదేశాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో తడి, ,పొడి చెత్త వేరు చేసే విధానం మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బర్ల మల్లికార్జున్, కొర్తివాడ లలిత రాములు, ప్రవీణ్, ఆర్ ఓ వెంకట్‌నారాయణ, మంచిర్యాల మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)




విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)



ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)




కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)



ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)



ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)



కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)



స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)



బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)




ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)



ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)



ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)



పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

పెద్దగండి చెరువుకు మహర్దశ

• ఆనందంలో ఎల్లాయపల్లి రైతులు • రూ. 1.12 కోట్ల నిధులు మంజూరు • మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



అభివృద్ధికి నోచుకోనున్న పెద్దగండి చెరువు

చిన్నకోడూరు, జనవరి 3, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని బీడు భూములను సస్యశ్యామలం చేసి, రైతన్నల కళ్లలో సంతోషం చూసేందుకు భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చేందుకు చెరువులను అభివృద్ధి చేస్తున్నారు. కాకతీయుల కాలం నాటి చెరువులకు పూర్వ వైభవం తీసుకువస్తూ వాటిని పునరుద్ధరిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు విడుతల్లో మిషన్ కాకతీయలో వేల చెరువులను పునరుద్ధరణ చేశారు. ప్రస్తుతం 4వ దశలో రాష్ట్రంలో మిగిలిన అనేక చెరువుల పునరుద్ధరణ మండలంలోని ఎల్లాయపల్లి గ్రామంలోని పెద్దగండి చెరువు అభివృద్ధికి నోచుకుంది. ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని ఈ చెరువుకు మంత్రి చొరవతో మహర్దశ రానుంది. మంత్రి హరీష్‌రావు రూ. 1.12 కోట్లతో పెద్దగండి చెరువు అభివృద్ధి జరుగనుంది. గతంలో గండి చెరువును చూస్తే ఇది చెరువేనా అనే స్థితిలో ఉండేది. అలాంటి చెరువు మంత్రి కృషితో అభివృద్ధికి నోచుకుంది. మంత్రి విడుదల చేసిన నిధులతో 5 కి.మీ.లు కట్ట వెడల్పు, అలుగు కింది భాగంలో వంతెన నిర్మాణం, కట్టలోపలి భాగంలో రాతి తెట్టె, రైతుల పొలాల్లోకి కాల్వల ద్వారా సాగునీరు వెళ్ళేందుకు రెండు వంతెనల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్దగండి చెరువు కింద 250 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు అభివృద్ధి జరిగితే ఆయకట్టు ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు నీరు చేరి భూగర్భ జలాలు పెరిగి పచ్చని పంట పొలాలుగా మారి ఈ ప్రాంతం హరితవర్ణాన్ని పులుముకోనుంది.



ఇందుకోసం పనులు వేగంగా పూర్తయ్యేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి ఏసి పనులు కూడా ప్రారంభం కానున్నాయి.

• ఆనందంలో రైతన్నలు

ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోగా చుక్క నీరు కూడా లేని పెద్దగండి చెరువుకు మంత్రి హరీష్‌రావు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయడం రైతన్నలకు ఒక వరం. మా కష్టాలను తెలుసుకొని మా కళ్లలో సంతోషం చూసేందుకు మంత్రి చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. చెరువు అభివృద్ధి జరిగి భూగర్భ జలాలు పెరిగి మా పంటలు చక్కగా పండుతాయని ఆనందం వ్యక్తం చేస్తూ రైతన్నలు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మెదక్ , జనవరి 3 , మనం న్యూస్, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు తమ వార్డులలో విద్యుత్ సమస్యపై అధికారులను నిలదీశారు.అనంతరం ఉప సభాపతి మాట్లాడుతూ పనులలో నిర్లక్ష్యం ఎందుకని కాంట్రాక్టర్ సవ్యంగా పని చేయకపోతే మీరేమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌన్సిల్ సభ్యులు చెప్పినటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారి చేశారు.పట్టణంలోని వివిధ వార్డులలో కరెంటు వైర్లు తెగి పడుతున్నాయని పలుమార్లు తమకు ఫిర్యాదు వచ్చినట్లు ఇకపై నుండి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.సమస్యలను పరిష్కరించకుంటే మీ ప్రోగ్రెస్‌లో రిమార్కులు చోటు చేసుకుంటాయని అన్నారు.పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసిన వివరాలు అందించాలని ఎక్కడ కరెంటు సమస్య ఉన్నా నా దృష్టికి రాకూండా చూసుకోవాల్సిన భాధ్యత అధికారులదేనని అన్నారు.పని చేయని వారు తమ ఉద్యోగానికి రాజీనామ చేసి ఇంటి వద్దనే కూర్చోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , వైస్ చైర్మన్ రాగి అశోక్ , విద్యుత్ శాఖ అధికారి ప్రవీణ్ , డిఈ వెంకట రత్నం , మున్సిపల్ కమిషనర్ ప్రసాద రావుతో పాటు కౌన్సిలర్లు సలాం , వెంకట రమణ , నాగయ్య , మధు సూదన్ , రబీన్ దివాకర్ ,వతారం నర్సింలు , ఆర్కె శ్రీను , మాయ మల్లేశం , గోదల జ్యోతి , సులోచన , రాధ , అంకం చంద్రకళ , విజయలక్ష్మి, బట్టి సులోచన , దొంతి లక్ష్మి , కేశమ్మతో పాటు తదితరులున్నారు.

మెదక్‌లో ఘనంగా సావిత్రి బాయిపులే జయంతి వేడుకలు



మెదక్ , హవేలీఘనపూర్ , జనవరి 3 , మనం న్యూస్ , సావిత్రిబాయిపులే దేశంలోనే మహిళా ఉపాధ్యాయురాలు. ఆమే 187 జయంతిని పురస్కరించుకుని వివిధ సంఘాలు , మెదక్ పట్టణంలోని వెలుగు పాఠశాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపులే అని నేడు మహిళలు ఉన్నత స్థాయి విద్యను స్వేచ్ఛగా అభ్యసిస్తున్నారంటే ముఖ్య కారణం సావిత్రి భాయి పులే అని హర్షం వ్యక్తం చేశారు.నాడు పట్టుదలతో విద్య నేర్చుకుని ఇతర మహిళలకు , బాలికలకు విద్యను నేర్పించి మహనీయురాలు అనిపించుకుందని పొగిడారు.ఆమేను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరం ముందుకు వెళ్ళాలని సూచించారు.

టీమాస్ ఆధ్వర్యంలో నివాళులు

హవేలిఘనపూర్‌లో టీమాస్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో సావిత్రబాయి పులే చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం , ఎన్‌పిఆర్‌డి మహిళా కన్వీనర్ దుర్గా , సాయిలు పూలమాల వేసి నివాళులర్పించారు.

మండల కేంద్రంలోని స్థానిక ప్రైమరి స్కూల్‌లో ఉపాధ్యాయులు వనజాక్షి , విజయలక్ష్మి , జ్యోతి , లక్ష్మి , శంకర్‌లు విద్యార్థులతో కలిసి సావిత్రబాయి పులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో మెదక్ మార్కెట్ కమిటి యార్డులో రాష్ట్ర నాయకులు ఎ.నర్సింహ చారి ,మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పండ్ల బ్రహ్మం , జిల్లా ఉపాధ్యాక్షులు నాయిని ప్రవీణ్ కుమార్ , జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు మని కుమార్‌తో పాటు వెల్దుర్తి , పాపన్నపేట , మెదక్ మండలాలకు చెందిన రమేష్ గౌడ్ , ఉపాధ్యాక్షులు రాజు , మధుసుదన చారి , రవి , కుమార్ తదితరులు సావిత్రబాయి పులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నూతన సంవత్సరం క్యాలెండరును ఆవిష్కరించిన ఎస్పీ

సంగారెడ్డి ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

సంగారెడ్డి, జనవరి 3, మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం లో తెలంగాణ పోలీస్ మినిస్టియన్ స్టాఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2018 సంవత్సర క్యాలెండరును జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ మహేందర్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ప్రతీ ఒక్కరు సుఖః శాంతులతో ఉండాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఓ షేక్ హైదర్, ఏఆర్‌డిఎస్పీ సంజీవ్, ఆర్ హరిలాల్, డిపిఒ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ నాగరాజు, జనరల్ సెక్రెటరీ సలీం, జాయింట్ సెక్రెటరీ సంతోక్ సింగ్, ఆర్గనైసింగ సెక్రటరీ వాల్యా నాయక్, ట్రెజరర్ సౌజన్య, సూపరింటెండెంట్ సిరాజుద్దీన్, ఎస్‌బి ఎస్‌ఐ దశరథ్, ఇతర పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



11వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలి



ఆందోళన చేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నారాయణఖేడ్, జనవరి3, మనం న్యూస్ః11వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి, పీఆర్సీని ప్రకటించాలంటూ టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్తానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాశీనాథ్‌జాదవ్ మాట్లాడుతూ 2018 జూలై 1వ తేదీ నుంచి 11వ పీఆర్సీ అమల్లోకి వస్తుంది కాబట్టి ఏడాది ముందుగానే కమిటీ వేసి పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. 10వ పీఆర్సీ 2013 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చినందున 11వ పీఆర్సీ కూడా జూలై మాసంలో అమలు చేయాలన్నారు. గతంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే రెండు పీఆర్సీలు ఉద్యోగులు కోల్పోయారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన ఉద్యోగులకు ఫ్రెండ్లీ ప్రభుత్వంగా భావించే తెలంగాణ ప్రభుత్వం వెంటనే 11వ పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్, విఠల్, నాయకులు యాదయ్య, శశికాంత్, ఏసుదాస్, గోవర్ధన్, రాజ్‌కుమార్, బాబురావు, గురునాథ్, నామ్య, కిష్టయ్య, వాజిద్, రవీందర్, గోవింద్‌రావు, దీపక్, లావణ్య, మంగుబాయి, ఐలబాయి, పవిత్రవాణి, రత్నవేణి తదితరులు పాల్గొన్నారు.


వారం రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఈఓ వాసంతి

నారాయణఖేడ్ జనవరి3, మనం న్యూస్ః వారం రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లేనియెడల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపి వేయబడుతాయని ఖేడ్ గ్రామ పంచాయతీ ఈఓ వాసంతి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో భాగంగా మహిళల ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు ప్రభుత్వం నిర్మింప చేస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లను వెంటనే నిర్మించుకోవాలన్నారు. దరఖాస్తుచేసుకొని మంజూరైన వారు వెంటనే నిర్మించుకోవాలని, నిర్మాణం కోసం ఇంత వరకు దరఖాస్తు చేసుకోని వారికి రేషన్‌కార్డు రద్దు చేయబడి, రూ.500ల జరిమాన విధించడమే కాకుండా పెన్షన్ సౌకర్యాన్ని రద్దు చేయబడుతుందన్నారు.

బాధిత కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేసియా



మామిళ్ళ అంజనేయులు

హవేలిఘనపూర్ , జనవరి 3 , మనం న్యూస్ ః అగ్ని మంటలకు ఆహూతి అయిన 5 కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిసిసి జిల్లా అధికార ప్రతినిధి మామిళ్ళ అంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుదవారం నాడు ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలోని రాజిపేటలో దళిత వాడకు చెందిన 5 కుటుంబాలు ఆగ్నికి ఆహూతై సర్వం కోల్పోయారు.కావున దళితులకు మూడు ఎకరాల వ్యవసాయ భూమి , డబుల్ బెడ్ రూంలు వెంటనే మంజూరు చేయాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామిలను నెరవేర్చాలన్నారు.గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం వెంటనే దళితులకు న్యాయం చేసి నిరుపించుకోవాలని మామిళ్ళ అంజనేయులు డిమాండ్ చేశారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి

- వందపడకల ఆసుపత్రి గుత్తేదారుపై ఆగ్రహం
- ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభోత్సవానికి సిద్ధం
- కొండపోచమ్మ నిర్వాసితులకు డబుల్ ఇండ్లు కట్టి తీరుతాం
- సిద్దిపేట కలెక్టర్ వెంకట్రామిరెడ్డి



కూరగాయల మార్కెట్ ప్లాన్ కాపీని పరిశీలిస్తున్న కలెక్టర్



వంద పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

గజ్వేల్, జనవరి 3, మనం న్యూస్ః ప్రభుత్వ వైద్య సేవలను గ్రామీణ ప్రాంతా లకు చేరువ చేయడానికి ముఖ్య మంత్రి కేసీఆర్ వంద పడకల ఆసుపత్రిని ఏర్పా టు చేయడం జరుగుతుందని, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అవసరమైన విధంగా ప్రజలకు అందుబాటులోకి రాను ందని జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అన్నా రు. బుధవారం రోజు గజ్వేల్ పట్టణంలో జరుగుతున్న వెజ్, నాన్‌వెజ్, వంద పడక ల ఆసుపత్రి భవ నాల నిర్మాణ పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గజ్వేల్ పట్టణంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాల ని, నత్తనడకన సాగుతున్న ఆసుపత్రి నిర్మా ణ పనుల గుత్తేదారులను ఆయన హెచ్చరిం చారు. రైతులకు అవసరమయ్యే విధంగా రూ. 7.21 కోట్లతో వెజిటేబుల్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో ఎలాంటి అపోహలకు పాల్పడకుండా అర్హులైన వారందరికి దుకాణ సముదాయాలు ఏర్పాటు చేస్తామని, వచ్చే మార్చి నాటికి కూరగాయల మార్కెట్ సముదాయం అందుబాటులోకి రానుందని, పనులు వేగవంతం చేయాలని ఆయన అన్నారు. వంద పడకల ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని నియమించి జిల్లాలో సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అత్యవసర సేవలతోపాటు అన్ని రకాల వైద్య చికిత్సలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం సిద్దిపేటలో ఉన్న మెడికల్ కళాశాల విద్యార్థులు, వైద్య సిబ్బందితోపాటు దుబ్బాక వంద పడకల ఆసుపత్రి సిబ్బంది ఇక్కడ పనిచేస్తారని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన వంద పడకల ఆసుపత్రిలో ప్రసవాల బ్లాక్, అత్యవసర విభాగాలు వేరువేరుగా చికిత్సలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆసుపత్రి పనుల్లో నత్తనడక సాగుతున్నా మౌళిక వసతుల పనులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ గుత్తేదారులను మార్చాలని హెచ్చరించారు. గజ్వేల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఈనెల 2వ వారంలో సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిసింది. అలాగే గజ్వేల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఫిబ్రవరి మాసంలో ప్రారంభోత్సవాల కోసం ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సమా



చారం. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొండపోచమ్మ జలాశయంలో భూ నిర్వాసితులకు ఏర్పాటు చేస్తున్న డబుల్‌బెడ్ ం ూం ఇండ్ల నిర్మాణ స్థలాన్ని ములుగు మండలం తునికిబొల్లారం వద్ద అధికారులతో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా గుత్తేదారులు వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అధునాతన సౌకర్యాలతో కానేదార్‌పల్లి, మామిడ్యాల, బలింపూర్ గ్రామాల భూ నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేసి ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని అన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే 186వ జయంతి

నారాయణఖేడ్, జనవరి3, మనం న్యూస్ః సామాజిక విప్లవ మూర్తి జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయిపూలే 186వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, జాతీయ మహిళ ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణకుమార్, మండల విద్యాధికారి విశ్వనాథంలు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ధృవతారగా సావిత్రిబాయిపూలే నిలిచారన్నారు. సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు అన్నారు. పీడిత ప్రజలు స్త్రీల అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప రచయిత్రి, నాయకి, మంచి వక్త, కులం, పితృస్వామ్యలపై కలం ఉద్యమం నడిపిన కవయిత్రి అన్నారు. యుక్త వయస్సులోనే సౌభాగ్యలను వదులుకొని శూద్రులు, దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవి, స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్యనభ్యసించడం సహజమని హ క్కు కనుక అందరూ చదివి సమానంగా బతకాలన్నారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సేతార జిల్లా నగ్‌గాంచ్‌లో సావిత్రిబాయి జన్మించారన్నారు. 9ఏళ్ల ప్రాయంలోనే జ్యోతిరావుపూలేను వివాహం ఆడి నిరక్ష్యరాస్యురాలుగా ఉన్న సావిత్రిబాయికి జ్యోతిరావుపూలే మొదటి గురువుగా మారి విద్యజ్ఞానం నేర్పి సామాజిక ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ సామాజిక ఉద్యమంగా ప్రతి ఒక్కరికీ విద్యనభ్యసింప చేయాలన్నారు. కార్యక్రమంలో స్వేరో జిల్లా వైస్ ప్రెసిడెంట్ సురేందర్, మల్‌గొండ, లక్ష్మణ్, జగన్, జీవన్, రవికుమార్, దుర్గయ్య, అర్జున్, రవి, రాంచందర్, నర్సయ్య, నర్వ పండరి, డాక్టర్ శ్రీనివాస్‌రావు, రాజాసింగ్, తుకారం, సత్యనారాయణ, విష్ణు, కవిత, గంగాధర్, బస్వరాజ్, ఓం ప్రకాశ్, రమేష్, హమిద్, రాంచందర్, అనిత, కవిత, శైలజ, విజయలక్ష్మీ, మడుపతి నరేష్, రవీందర్‌యాదవ్, జగదీష్, లావణ్య, పవిత్రవాణి, శ్వేత, మమత, అన్నపూర్ణ, దివ్య, లలిత, శోభరాణి,సునీత, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయిపూలే

జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మహిళా సాదికారిత కోసం కృషి చేసిన తొలి మహిళా సావిత్రి బాయి పులే

మెదక్ , జనవరి 3 , మనం న్యూస్, స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన తొలి మహిళ సావిత్రిబాయి పులే అని సావిత్రి బాయి పులే రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు బెల్లం మాదవి పేర్కొన్నారు.బుధవారం సుందరయ్య కళా విజ్ఞాన కేంద్రంలో సావిత్రి బాయి పులే 187 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా కరీంనగర్ జెడ్పి చైర్మన్ తుల ఉమ చేతుల మీదుగా తెలంగాణ జాగృతి మెదక్ జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ళ మల్లికను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన దీర వనిత సావిత్రి బాయి పులే అని అన్నారు.దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎన్నో సేవలు అందించారని మహిళా సాదికారిత కోసం అమే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం



స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న కృష్ణమూర్తి దంపతులు

సిద్దిపేట, జనవరి 3, మనం న్యూస్ ప్రతినిధిః శ్రీ రామరాజు రావిచెట్టు హనుమాన్ దేవాలయంలో బుధవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగిందని శ్రీమాన్ వైద్యకృష్ణమాచార్యులు అన్నారు. ఉదయం 5 గంటలకు అభిషేకం, తిరుప్పావై సేవా కాలం, 11 గంటలకు కళ్యాణం జరిగాయన్నారు. రామరాజు హనుమాన్ మహిళా గోష్టి ఆధ్వర్యంలో పారాయణం, చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగాయన్నారు. కైంకర్యంలో ఉప్పల కృష్ణమూర్తి పద్మ దంపతులు పాల్గొన్నారు.

నోబుల్ యూత్ ఆధ్వర్యంలో పీఎసీయస్ సీఈఓ సర్దార్‌కు ఘనంగా సన్మానం



అభినందన మాల జ్ఞాపికను అందచేస్తున్న దృశ్యం


రేగోడ్ , జనవరి 3 , మనం న్యూస్ , మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుదవారం నోబుల్ యూత్ ఆధ్వర్యంలో పిఎసియస్ సిఈఓ సర్దార్ పటేల్‌కు ఘనంగా పూలమాల శాలువాలతో సన్మానం చేసిన అనంతరం అభినందన మాల జ్ఞాపికను అందచేశారు.ఈ సందర్భంగా నోబుల్ యూత్ భాద్యులు సుమన్ , పూర్ణ చందర్ , వినయ్ , జగదీష్ ,దత్తులు మాట్లాడుతూ ఉద్యోగ రిత్యా చేసిన సేవలే గుర్తింపునిస్తాయని సిఈఓ సర్దార్ పటేల్ తన విధి నిర్వాహణలో ప్రజలకు ఎన్నో సేవలు అందించి అందరి మన్ననలు పోందిన గొప్ప వ్యక్తి అన్నారు.పదవి విరమణ అనేది ప్రది ఉద్యోగికి సహజమే అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణాప్రతాప్ సింగ్ , ఎంపిడిఓ బస్వనప్ప , ఎంఈఓ అశోక్ రావు , సర్పంచ్ సునిత , నాయకులు నారాయణ , హనుమంతు , నోబుల్ యూత్ భాద్యులు అమృత్ చందర్ , దర్మచందర్ , కె.మహేష్ , సతీష్ అమర్ , పరశురాం గౌడ్ , లింగరాజు , పి.చంద్రకాంత్ , ఎం.రాజు తదితరులు పాల్గోన్నారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

6, 7న ఇర్ఫానిదర్గా ఉర్సు ఉత్సవాలు

• అఖిలభారత కవి సమ్మేళనం • మౌలాన్ అల్‌హబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా బందానవాజి దర్గా లో ఉత్సవాలు








సంగారెడ్డి, జనవరి 3, మనం న్యూస్ః

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శివారులోని శిశుమందిర్ ముందు గల ఇర్ఫాని దర్గా 15వ ఉర్సు ఉత్సవాలు జనవరి 6, 7 నుండి ప్రారపంభం కానున్నాయి. మౌలన్ అల్‌హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా బందానవాజి తన 108 సంవర్సాల జీవిత హయాములో ఎందరికో సన్మార్గాము నీతీ, నిజాయితి, మోక్షం, భక్తి ఆరాధన భోదించారు. చాలమంది జీవితాలను దశాదిశా నిర్ధేశించారు. గమ్యం మానవుడు మానువుని జన్మ కర్తవ్యం సమాజం నైతిక విలువలు ఇతరుల పట్ల సత్ప్రవర్తన లేని వారకి నీడ కల్పించడం లాంటి మర్గాల ద్వారా భక్తులు తమ కష్టాలు, కోర్కేలు, మొక్కులు తీర్చుకొనేవారు. ప్రతి సంవత్సరము జరిగే ఉర్సు ఉత్సవాలలో కులమతాలకు అతీలంగా వారీ వారీ మొక్కులు తీర్చుకోవడం జరగుతుంది. మహారాష్ట్ర, కర్ణాటక, నాందెడ్, బీదర్, బస్మత్, పర్బని, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, సిద్ధిపేట, హైదరాబాద్ ప్రాంతాలలో మౌలాన్ అల్‌హబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా బందానవాజి భక్తులు ఉన్నారు. వారు కూడా ఉర్సు ఉత్సవాలలో పాల్గోనడం జరుగుతుంది. ఈ నెల 6వ తేది నాడు స్థానిక జామీయ మజీద్ జిల్లా జైలు దర్గర నుండి సంగారెడ్డి ప్రధా న రహ దారుల గుం డా గంధం ఊరేగింపుగా వెళ్ళి ఇ ర్ఫా ని ద ర్గా గం ధా రా ధ న కార్యక్రమము జరుగుతుంది. తదనంతరం రాత్రి 9 గంటలకు దర్గ ప్రాంగణంలో అఖిల భారత కవి సమ్మెళనము దీనికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ కవుఉల డా. మాజిద్ దేవ్‌బంది (ఢిల్లీ), మీసం గోపాల్ పురి (మధ్యప్రదేశ్), జలాల్ మైకష్ (భోపాల్), అక్బర్ తాజ్ (యం.పి, మధ్యప్రదేశ్), జమీల్ సాహి (మాలెగావ్), ఫిరోజ్ రషీద్ (నాందెడ్), వలి మహమ్మద్ జాహెద్ హరియాన్వి (హర్యాణ), ఫయాజ్ అలి సికిందర్ (సంగారెడ్డి), మహమ్మద్ సాబెర్ (బస్మత్) లు ఈ ఉర్సులో పాల్గొంటారు. ఈ నెల 7వ తేది నాడు సాయంత్రం దీపారాధన, మహిఫిలే సమా (ఖవ్వాలి), అన్నదానము జరుగును. ఈ రెండు రోజుల కార్యక్రమములో వివిధ దర్గాల ఫీఠాధిపతులు, ప్రజలు, భక్తులు కులమతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో వేల సంఖ్యలో పాల్గోంటారని చెప్పారు. ఇర్ఫాని దర్గా కమిటి నిర్వాహకులు సజ్జాద్ నషీన్ (పీఠాధిపతి) హకిమ్ ఉమర్‌బిన్ అహ్మద్ తెలిపారు. ఈ ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలకు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ఆశీర్వచనాలు పొందాలని ఇర్ఫాని ఉర్సు కమిటి కోరారు.











మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

• జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మైనార్టీ నాయకులు • టీపీసీసీ మైనార్టీ విభాగం వైస్ ఛైర్మన్ వహీద్‌ఖాన్

సిద్దిపేట టౌన్, జనవరి 3, మనం న్యూస్ః ముస్లింల అభ్యున్నతికి పాటుపడుతామని గొప్పలు చెప్పుకుంటున్న తెరాస ప్రభుత్వం పథకాల అమలులో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మైనార్టీలను ఇబ్బందులకు గురిచేస్తుందని టిపిసిసి మైనార్టీ విభాగం వైస్ ఛైర్మన్ వహీద్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మైనార్టీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతి ఒక్కరు షాదీముబారక్ పథకానికి అర్హులని చెప్పి అమలు విషయంలో మాత్రం లబ్ధిదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ షాదీ ముబారక్ చెక్కులను పెళ్ళిరోజు ఇవ్వకుండా సంవత్సరం తర్వాత ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. సిద్దిపేట, మెదక్,సంగారెడ్డి జిల్లాల్లో ముస్లింలకు కొత్త స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని, అలాగే ఉర్ధూ 2వ అధికార భాషగా నిర్లక్ష్యంబారిన పడకుండా చూడాలన్నారు. సిద్దిపేట జిల్లాలో వక్ఫ్ బోర్డు స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని,ఏ ఒక్క అధికారీ పట్టించుకోవడం లేదని, సర్వే నెంబ, 471, 1471, 1473 మిట్టపల్లి, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో కోట్ల రూపాయల వక్ఫ్‌బోర్డు ఆస్థులు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. మూతపడ్డ ఉర్ధూ కంప్యూటర్ సెంటర్‌లను తెరిపించాలని, మైనార్టీ కార్పోరేషన్ రుణాలను డైరెక్టు లోన్‌ల ద్వారా స్వయం ఉపాధి కొరకు మంజూరుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



జేసికి వినతిపత్రం అందిస్తున్న మైనార్టీ నాయకులు

జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ హుస్సేన్, సయ్యద్ మొహినొద్దీన్, ఆజాం హుస్సేన్, సయ్యద్ కలీమొద్దీన్, మోహినొద్దీన్, అజీమొద్దీన్, ఎండి ఖాజా, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

• 7, 8 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన



సిద్దిపేట టౌన్, జనవరి 3, మనం న్యూస్ః పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. బుధవారం 7, 8 వార్డులలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. మొదట 7వ వార్డులోని కరీంనగర్ రోడ్డులో జరుగుతున్న ఫుట్‌పాత్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే ఫుట్‌పాత్ వెంబడి ఉన్న డెబ్రిస్ తొలగించాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట 7వ వార్డు కౌన్సిలర్ మల్యాల ప్రశాంత్ ఉన్నారు. అనంతరం 8వ వార్డులో కౌన్సిలర్ నర్సయ్యతో కలిసి పర్యటిస్తూ వార్డులో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ లక్ష్మణ్, మేనేజర్ నరేందర్, ఎస్సై సత్యనారాయణ, ఏఈలు యాదగిరి, రంజిత్, సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

కూడవెల్లిలో ముగిసిన వేలంపాట

దుబ్బాక రూరల్, జనవరి 3, మనం న్యూస్ః

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి మాగమాస జాతర ఈనెల 16వ తేది నుండి ప్రారంభం కానున్న సందర్భంగా ఆలయ సమీపంలో బుధవారంనాడు నూనె గురుగులు, పుట్నాలు,ప్యాలాలు, లడ్డు, పులిహోర ప్రసాదాల విక్రయాలకు బహిరంగ వేలంపాట నిర్వహించినట్లు ఆలయ ఈఓ శ్రీనివాస్‌శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. బుధవారంనాడు నిర్వహించిన వేలంపాటలో టెంకాయలను రూ. 1.70 లక్షలకు గుండ్ల శంకర్, ప్రసాదాన్ని ఆదిమూల భాస్కర్ రూ. 2.10 లక్షలకు, ప్యాలాలు, పుట్నాలను ముక్క శ్రీనివాస్ రూ. 9900లకు, నూనె గురుగులను కుమ్మరి బాగులు రూ. 9 వేలకు, పార్కింగ్‌ను రూ. 12 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. నాగరాణి, మల్లేశం, ఎంపిటిసి లక్ష్మి స్వామిగౌడ్, ఆలయ ఛైర్మన్ శంకర్‌గౌడ్, సభ్యులు రాజయ్య, రాములు, అంజయ్య, రమేష్, పర్శరాములు, అర్చకులు శ్రీనివాసాచార్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుంది

• ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా ఎర్రోల్ల శ్రీనివాస్ నియామకం • హర్షం వ్యక్తం చేసిన టీఆర్‌ఎస్‌వి నాయకులు



స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న టీఆర్‌ఎస్‌వి నాయకులు

సిద్దిపేట, జనవరి 3, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన విద్యార్థి ఉద్యమ నేతకు సముచితన్యాయంగా పదవి దక్కడం సంతోషంగా ఉందని పనిచేసిన వారికి పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుందని సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని మంత్రి హరీష్‌రావు నివాసంలో టీఆర్ఎస్ వి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎర్రోల్ల శ్రీనివాస్ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా ని యామకం అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజనర్సు మాట్లాడుతూ పార్టీకి వెన్నుముక టీఆర్‌ఎస్‌వి అని, ఉద్యమ సమయంలో టీఆర్‌ఎస్‌వి అధ్యక్షులు ఎర్రోల్ల శ్రీనివాస్ నేతృత్వంలో విద్యార్థి ఉ ద్యమం ఉవ్వెత్తున లేచి తెలంగాణ సాధనకు సాకా రం అయిందని, నేటి టీఆర్‌ఎస్‌వి ప్రభుత్వ పథ కాలను ప్రజల్లో ప్రచారం చేసి ప్రభుత్వానికి, ప్రజ లకు వారధిగా నిలవాలని సూచించారు. పార్టీకోసం పనిచేసే వ్యక్తులకు తప్పకుండా అవకాశాలు వస్తా యని, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. అనంతరం టీఆర్‌ఎస్‌వి జిల్లా సమన్వయకర్త మేర్గ మహేష్ మాట్లాడుతూ ఎర్రోల్ల శ్రీనుకు పదవి యావత్ తెలంగాణ విద్యార్థి లోకానికే గర్వకారణమని, ఆయనను ఆ పదవిలో నియమించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్‌రావులకు సిద్దిపేట జిల్లా తెరాసవి పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వి నాయకులు పెర్క బాబు, మండల అధ్యక్షులు గజ్వేల్ బాలు, తప్పాట పర్శరాములు, నార్లాపురం రామ్మోహన్, శ్రీనివాస్, కర్రోల్ల సతీష్, సామల్ల రమాకాంత్, గోవిందారం రవి, అశోక్, శ్రీకాంత్, రాకేష్, జై తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సిద్దిపేట టౌన్, జనవరి 3, మనం న్యూస్ః అనారోగ్యంతో ఇటీవల మరణించిన 1వ వార్డుకు చెందిన జేజే చంద్రకళ కుమారుడు రాజు (32) కుటుంబానికి కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్ బుధవారం తక్షణ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని, వాటి పరిష్కారం దిశగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు.



నకిలీ ఎరువులను అమ్ముతున్న వ్యక్తులను పట్టుకున్న గ్రామస్థులు



అమ్ముతున్న నకిలి విత్తనాలు

పాపన్నపేట , జనవరి 3 , మనం న్యూస్ , వ్యవసాయ అదికారుల అనుమతి లేకుండా ఎరువులను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇంచార్జి ఎఓ ప్రతాప్ అన్నారు. దోమ పోటును ఆసరా చేసుకుని అమాయక రైతులను మోసం చేస్తు నకిలి ఎరువులను అమ్ముతున్న వ్యక్తులను పాపన్నపేట మండలం మిన్‌పూర్‌లో గ్రామస్తులు బుదవారం పట్టుకున్నారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ విజయ బయో ఫర్టిలైజర్‌కు చెందిన సేల్స్ మ్యాన్ శ్రావణ్ ఎరువులను విక్రయించేందుకు మిన్‌పూర్‌కు చేరుకున్నట్లు తెలిపారు.వ్యవసాయ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నకిలి ఎరువులను అమ్ముతున్నాడని శ్రావణ్ పట్టుకుని గ్రామపంచాయితి వద్ద నిలదీశారు.అనంతరం వ్యవసాయ , పోలీస్ అధికారులకు సమాచారం అందించారు.సంఘటన స్థలనికి చేరుకున్న ఏఈఓలు నెలవంక , ప్రశాంత్‌లు చేరుకుని వ్యవసాయ శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు.అడుగు మందు , పిచికారి , గుల్కల ప్యాకేట్లు నకిలివి అని నిర్ధారించారు.అనంతరం ఇంచార్జి ఏఓ ప్రతాప్ సంఘటన స్థలానికి చేరుకుని శ్రీ విజయ బయో ఫర్టి లైజర్ వ్యక్తులపై చర్యలు తీసుకుని అమ్మిన ఎరువులను స్వాధినం చేసుకుని రైతుల డబ్బులను రికవరి చేస్తామని తెలిపారు.ఎంపిటిసి మంజూల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులను మోసం చేస్తు ఎరువులను అమ్మిన కంపేనిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.మిన్‌పూర్‌తో పాటు కుర్తివాడ , ఎల్లాపూర్ , దౌలాపూర్ గ్రామాలలో అమ్మిన ఎరువులను సైతం స్వాధీనం చేసుకుని రైతులకు డబ్బులు చెల్లించేలా చూడాలని తెలిపారు.



గ్రామ పంచాయితి వద్ద బందించిన దృశ్యం

నీటిలో పోసినా కరగడం లేదు

రైతు మల్లయ్య



శ్రీ విజయ ఫర్టి లైజర్ నుండి కొనుగోలు చేసిన అడుగు మందు నీటిలో పోసిన కరగడం లేదని మిన్‌పూర్ గ్రామానికి చెందిన రైతులు ఆరోపించారు.ఒక బస్తాకు వెయ్యి రూపాయలు తీసుకుని తమను మోసం చేసారని పేర్కోన్నారు.

మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోండి

రైతు లక్ష్మయ్య



వేసిన పంటలను కాపాడుకునేందుకు ఆరుగాలం కష్టపడుతుంటే ఈ మందు ఆ మందు అంటు రైతులను మోసగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
   1) వావిలాల గోపాలకృష్ణయ్య
   2) తెన్నేటి విశ్వనాథం
   3) అయ్యదేవర కాళేశ్వరరావు
   4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
   1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
   2) గైడ్ టు జాగ్రఫీ
   3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
   1) 1784 2) 1786
   3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
   1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
   3) మీర్ మహబూబ్ అలీఖాన్
   4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కిందివాటిలో సరైన జత ఏది?
   1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
   2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
   3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
   4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
   1) దేశీయకొండ పట్టణం
   2) వాలికొండాపురం
   3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
   1) కేథరిన్ 2) మేరీ
   3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించార?
   1) 1509 2) 1510
   3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
   1) లార్డ్ హెన్నీ హార్డింజ్
   2) చార్లెస్ మెట్‌కాఫ్
   3) లార్డ్ విలియం బెంటింక్
   4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాల యాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1914 2) 1916
    3) 1918 4) 1920
11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
    1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
    3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
    1) 1806 2) 1816
    3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
    1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    2) మాగంటి అన్నపూర్ణమ్మ
    3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
    4) యామినీ పూర్ణతిలకం
14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
    1) తాండ్ర పాపారాయుడు
    2) విజయరామరాజు
    3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
    1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    2) ఎ.సి.మజుందార్
    3) మోతీలాల్ నెహ్రూ
    4) చిత్తరంజన్‌దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
    1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
    3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
    1) 1950 ఏప్రిల్ 18
    2) 1951 మే 16
    3) 1950 మే 16
    4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
    1) వారణాసి 2) పూణె
    3) వార్ధా 4) ఢిల్లీ
19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
    3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
    1) మెహదీ నవాజ్‌జంగ్
    2) వినాయకరావు కొరాట్కర్
    3) దిగంబరరావు బిందూ
    4) జి.ఎస్.మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
    1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
    3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
    1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
    3) ఇండియన్ బ్యాంక్
    4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
    1) ఆదోని 2) ముండ్లపాడు
    3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
    1) 1906 2) 1908
    3) 1909 4) 1910
25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
    1) 1824 2) 1826
    3) 1828 4) 1832
26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
    1) మోతీలాల్ నెహ్రూ



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

హిస్టరీ

    2) బులుసు సాంబమూర్తి
    3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్
27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
    1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
    3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
    1) 1813 చార్టర్ చట్టం
    2) 1833 చార్టర్ చట్టం
    3) 1781 జుడికేచర్ చట్టం
    4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
    1) ఒడిశా 2) గుజరాత్
    3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
    1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
    3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
    1) దండి 2) చంపారన్
    3) మీరట్ 4) కాన్పూర్
32. షాబందర్ అధికారి విధి?
    1) అంత:పుర విషయాలు
    2) విద్యా విషయాలు
    3) ఓడరేవు విషయాలు
    4) యుద్ధ విమానాలు
33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
    1) 1954 2) 1959
    3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
    1) కలకత్తా 2) మద్రాస్
    3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
    1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
    3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే?
    1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
    2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
    3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
    4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కిందివాటిలో సరైన జత ఏది?
    1) యానాం - ఫ్రెంచ్
    2) గోవా - పోర్చుగీసు
    3) పులికాట్ - డచ్చి
    4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
    1) సి.రాజగోపాలాచారి
    2) లార్డ్ మౌంట్‌బాటన్
    3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    4) కె.ఎం.ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
    1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
    3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి
40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
    1) ది లండన్ ఇండియన్ సొసైటీ
    2) ఇండియన్ అసోసియేషన్
    3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
    4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
    1) 1905 2) 1907
    3) 1910 4) 1912
42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
    1) ఎండ్లూరి సుధాకర్
    2) కత్తి పద్మారావు
    3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
    1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
    3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు
44. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) ప్రపుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
    2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
    3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
    4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ
45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
    1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
    3) టాబరెట్లు 4) జెస్యూట్లు
46. మైకేల్ మదుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
    1) కన్నడం 2) బెంగాలీ
    3) పంజాబీ 4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
    1) మొదటి షా ఆలం
    2) బహదూర్‌షా జాఫర్
    3) ఔరంగజేబు 4) షాజహాన్
48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
    1) మైకేల్ మదుసూదన్ దత్
    2) ముల్కరాజ్ ఆనంద్
    3) దీనబంధు మిత్ర
    4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
    1) ఎస్ఎ డాంగే 2) వి.డి.సావర్కర్
    3) దాదాబాయ్ నౌరోజీ
    4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
    1) పాట్నా 2) అలహాబాద్
    3) లాహోర్ 4) ఢాకా
51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
    1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
    3) వాట్సన్ 4) డ్రేక్
52. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
    2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
    3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
    4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
    1) 1764 అక్టోబర్ 22
    2) 1791 నవంబర్ 16
    3) 1757 ఆగస్టు 12
    4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
    1) రామ్సే మెక్‌డొనాల్డ్
    2) లాయిడ్ జార్జి
    3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్డ్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
    1) లాంగల్ 2) ది సోషలిస్ట్
    3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 1;
5) 4; 6) 2; 7) 1; 8) 2;
9) 1; 10) 2; 11) 3; 12) 3;
14) 4; 15) 4; 16) 2; 17) 4;
18) 4; 19) 4; 20) 3; 21) 2;
22) 3; 23)4; 24) 1; 25) 1;
26) 2; 27) 4; 28) 3; 29) 2;
30) 2; 31) 4; 32) 3; 33) 1;
34) 1; 35) 4; 36) 3; 37) 4;
38) 2; 39) 3; 40) 1; 41) 2;
42) 4; 43) 1; 44) 4; 45) 4;
46) 2; 47) 3; 48) 4; 49) 4;
50) 2; 51) 4; 52) 4; 53) 1;
54) 2; 55) 2.

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మౌత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికీ మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్గి సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ఫ్లాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్ట్‌లు 2) అమైలోప్లాస్ట్‌లు
3) క్రోమోప్లాస్ట్‌లు 4) క్లోరోప్లాస్ట్‌లు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనువాదం
3) ట్రాన్స్‌లోకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ

18. క్షయకరణ విభజనలో పారగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనెసిస్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హపమిస్టర్ 2) హాబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) కైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతర్ఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటాలమ్

31. సాంటాలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
బయాలజీ

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రాసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సిన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహారి బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుద్ధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రొటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోఫోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్కోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సిస్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లాక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలెటికా
ii) ట్రిపనోమా గాంబియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ఫ్రినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) పైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-ఫాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్ మొక్కలు
i) ఎల్ఎస్‌డీ a) ఎరిత్రోక్సైలాన్
ii) కెఫిన్ b) కాఫియా అరాబికా
iii) కొకైన్ c) కెన్నాబిస్
iv) హసిస్ d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4;
5) 1; 6) 2; 7) 4; 8) 1;
9) 1; 10) 4; 11) 3; 12) 3;
13) 4; 14) 3; 15) 4; 16) 2;
17) 2; 18) 3; 19) 2; 20) 1;
21) 2; 22) 2; 23) 2; 24) 3;
25) 2; 26) 3; 27) 3; 28) 4;
29) 3; 30) 2; 31) 3; 32) 2;
33) 4; 34) 1; 35) 1; 36) 4;
37) 1; 38) 3; 39) 4; 40) 3;
41) 2; 42) 2; 43) 2; 44) 2;
45) 2; 46) 4; 47) 1; 48) 2;
49) 2.

మరమ్మతులు ప్రారంభం

- మాసాలు గడిస్తే కాని మేల్కొనని అధికారులు



మరమ్మతులు చేస్తున్న దృశ్యం

కొడిపల్లి , జనవరి 3 , మనం న్యూస్ : ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న జెడ్పిహెచ్ఎస్ స్కూల్ సమీపంలో గేటు ముందర ఉన్న పైప్ లీకేజిని అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. నెలలు గడిచిన పట్టి ంచుకోని అధికారులు మనం వార్త ప్రచారణతో అప్రమత్తమైన అధికారులు బుదవారం ఉదయం జేసిబితో లీకేజి మరమ్మత్తులు చేపట్టారు.కాగ విధ్యార్థిని విధ్యార్థులు , ఉపాధ్యాయులు మనం పత్రికకు అభినందనలు తెలియజేశారు.

వంజరి సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన దేవేందర్‌రెడ్డి



క్యాలెండర్ నుఆవిష్కరిస్తున్న దేవేందర్‌రెడ్డి

రామాయంపేట , జనవరి 3 , మనం న్యూస్ : వంజరి సంఘం ఉమ్మడి జిల్లా క్యాలెండర్‌ను బుదవారం నాడు తెరాస రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి రామాయంపేట పట్టణంలోని దత్తాత్రేయ మందిరంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టి విజయలక్ష్మి యాదగిరి , వైస్ ఎంపిపి జితేందర్ గౌడ్ , జెడ్పిటిసి బిజ్జ విజయలక్ష్మి సంపత్ , సర్పంచ్ ప్రభావతి కిరణ్ , ఆత్మకమిటి చైర్మన్ రమేష్ రెడ్డి , వంజరి సం ఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశం , రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ , పోచయ్య , జిల్లా డైరెక్టర్లు కిరణ్ కుమార్ , కాలేరు హరి కిషన్ , రాధాకిషన్ , మల్లేశం తదితరులున్నారు.

మా గ్రామాన్ని ముంపు నుంచి తప్పించండి



578 వ రోజు దీక్ష చేస్తున్న రైతులు

తొగుట, జనవరి 3, మనం న్యూస్ః మల్లన్న సాగర్ ముంపు గ్రామ మైన వేములఘాట్‌లో రిలేనిరాహార దీక్షలు బుధవారం 578 రోజు లకు చేరుకున్నాయి. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ వారి గ్రా మాన్ని ముంపు నుండి తప్పించాలని, లేదంటే వారి పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షలో ఎ. కర్ణాకర్‌రెడ్డి, ఎస్. చంద్రయ్య, కె. బి క్షపతి, జి. సత్తయ్య, కె. బాలయ్యలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను ఒకే వేదికపైకి తీసుకురావాలి

- ప్రజా సంక్షేమం మరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు బి. ప్రసాద్



కార్యక్రమంలో మాట్లాడుతున్న బి. ప్రసాద్

దుబ్బాక రూరల్, జనవరి 3, మనం న్యూస్ః రాష్ట్రంలోని ప్రజా సమస్యలను ఒకే ఎజెండాపైకి తె చ్చి పరిష్కరించేవిధంగా ఉమ్మడి ఉద్యమాలు నిర్మి ంచి పాలకుల కళ్లు తెరిపించాలని టిమాస్ స్టీరింగ్ క మిటీ సభ్యులు బి. ప్రసాద్ అన్నారు. బుధ వారంనాడు దుబ్బాకలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌ జ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వర కు ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు ఎవరి కివారే పోరాటాలు చేస్తున్నారని, వారందరిని ఒకే వేదికపైకి తెచ్చి వారి ఆధ్వర్యంలో ఉమ్మడిగా ఉద్య మాలు రూపొందించాలన్నారు. ప్రజా సమస్యలు గుర్తించడానికి గ్రామాల్లో టీమాస్ సంఘాలు సర్వే చేసి సమస్యలపై ఈనెల 11 నుండి మండల అధికా రులకు వినతిపత్రం ఇవ్వాలని, 16 నుండి 4 రోజు లు మండలాల్లోనే నిరాహార దీక్షలు చేయాలని, జన వరి 22న జిల్లా కలెక ్టర్ కార్యాల యం ముందు ధర్నాచే యా లన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమ స్యలు గాలికి వదిలి పెట్టుబడిదారు లకుకొ మ్ము కాస్తున్నాయన్నారు. దళితు లపై రోజూ దాడు లు జరు గుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకు న్నపాపాన పోలేదన్నారు. ఏటా కోటి ఉద్యోగాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఉన్న ఉద్యోగాలు, ఉపాధిని ఊడగొడుతుందన్నారు. బంగారు తెలంగాణ అనిచెప్పి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం దొరల ప్రభుత్వంగా మారిందన్నారు. సా మాజిక తె లంగాణ ప్రజా సమస్యలపై పరిష్కారమే ధ్యేయంగా టీమాస్ ఏర్పడిందన్నారు. అంతకుముందు సావి త్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ కార్యక్రమంలో టిమాస్ జిల్లా స్టీరింగ్ సభ్యులు గోపాల స్వామి, దుబ్బాక మండల నాయకులు గొడ్డుబర్ల భాస్కర్, రామకృష్ణ, సాదిక్, ప్రశాంత్, యాదగిరి, కెవిపిఎస్ నాయకులు మహేందర్, బిఎస్‌పి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని వృథా చేయకూడదు : జెడ్పీవైస్ చైర్మన్



గ్రామసభలో మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య

నంగునూరు, జనవరి 3, మనం న్యూస్ః త్రాగునీటిని వృధా చేయకూడదని జెడ్పివైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. బుధవారంనాడు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలోని పంచాయతి కార్యాలయంలో సర్పంచ్ ఎల్లంకి రవిందర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పివైస్ చైర్మన్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ లందరూ మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే మంచినీటిని వృధా చేయకుండా నల్లాలకు ట్యాప్‌లను బిగించాలన్నారు. అదేవిధంగా రోడ్లపై చెత్త వేయకుండా డంప్ యార్డులలోనే వేయాలని సూచించారు. మురికినీరు రోడ్లపై రాకుండా ఇం కుడుగుంతల్లోకే వెళ్లేటట్లు చూసుకొని ఇంటి పరిసరప్రాంతాలు శుభ్రంగా ఉం చుకున్నట్లయితే ప్రజలు ఎలాంటి రోగాలబారిన పడకుండా ఉండడం జరు గు తుందన్నారు. మురికినీటిలో వాలిన దోమలు కుట్టడంతో ప్రజలు అనా రోగ్యా నికి గురవుతారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలను పెం చేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శంకర్, పంచాయతి సెక్రటరీ బాబు,వీఆర్ఓ అశోక్, హెల్త్ సిబ్బంది మహేందర్, నాయకులు రాము లు, రాజ య్య, వేణు, శ్రీనివాస్, కనకరాజు, ఐలయ్య, నర్సయ్యలతోపాటు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో దళితులపై దాడులు

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దే వులపల్లి యాదగిరి



విలేకరులతో మాట్లాడుతున్న దేవులపల్లి

నంగునూరు, జనవరి 3, మనం న్యూస్ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అం డతో దళితులపై దాడులు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దే వులపల్లి యాదగిరి అన్నారు. బుధవారంనాడు ఆయన విలేకరులతో మా ట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతోనే అగ్రవర్ణాలు దళితులపై దా డులు చేస్తున్నారని, కేసీఆర్, మోడి అండదండలతో ఇటు తెలంగాణలో, అ టు బిజేపి పాలిత రాష్ట్రాల్లో అగ్రవర్ణాలు తీవ్రవాదుల్లా దళితులపై దాడులు చే స్తున్నారన్నారు. సంబంధిత ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోనందునే రోజు రోజుకు దాడులు అధికమవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు చూసి చూడనట్టు ఉన్నందువల్ల అడ్డుఅదుపు లేకుండా దాడులు అధికమ వుతున్నాయన్నారు. ఇ ప్పటికైనా దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కా ర్యక్రమంలో గుంటిపల్లి శ్రీనివాస్, చెలికాని యాదగిరి, గొరెబోయిన సంపత్, దాసరి కిషన్, దేవులపల్లి రాజులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

దౌల్తాబాద్, జనవరి 3, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో బుధవారం రోజున బైంసామాత ఆశ్రమ నిర్వాహకురాలు మి న్నునిరాల కుమార్తె సరిత విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. మినునిరాల మాట్లాడుతూ మాతా ఆశ్రమ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం ఎస్సీ, బిసి హాస ్టల్‌లో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి బా గా చదువుకొని ప్రయోజనకారులు కావాలన్నారు. అనంతరం హై స్కూల్ హెచ్ ఎం రుక్మిణి మినునిరాలకు శాలువా కప్పి సన్మానించారు. స్థానిక ఎస్సై మన్నె స్వామి, తహశీల్దార్ నరేందర్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిటిసి ఉమాదేవి భద్రయ్య, హాస్టల్ వార్డెన్ ఆర్. నరేందర్, హిందీ పండిట్ శ్రీనివాస్, సూరంపల్లి మాజీ ఎంపిటిసి సత్యం, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు, జిల్లా అధికార ప్రతినిధి కె. యాదగిరి తదిత రులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామ సభలు



జగిర్యాలలో గ్రామ సభ నిర్వహించిన దృశ్యం

రేగోడ్ , జనవరి 3 , మనం న్యూస్ ః రేగోడ్ మండల పరిధిలోని జగిర్యాల , ప్యారారం గ్రామాలలో బుదవారం మరుగుదొడ్ల నిర్మాణాలపై , వాడుకంపై గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపిడిఓ బస్వనప్ప అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయడమే కాకుండా వాటిని ప్రతి ఒక్కరు వాడుకంలోకి తీసుకురావాలన్నారు.అంతే కాకుండా ఇంకుడు గుంతలు ప్రతి ఒక్కరు కట్టుకునేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అనిల్ , గ్రామ పెద్దలు రాములు , హనుమండ్లు , అంజయ్య తదితరులున్నారు.

తండ్రి మృతితో అనాధగా మారిన యువకుడు



రోధిస్తున్న యువకుడు

సిద్దిపేట రూరల్, జనవరి 3, మనం న్యూస్ః మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి మరణించడంతో కుమారుడు అనాదగా మారాడు. రాఘవాపూర్ గ్రామానికి చెందిన గ్యార ఎల్లయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందాడు. అంతకుముందు రెండు సంవత్సరాల క్రితం కుక్కకాటుతో తల్లి మరణించింది. దీంతో ఎవరూలేని అనాదగా మారిని వారి కుమారుడు గ్యార రాజశేఖర్‌ను ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించి ఉపాధి కల్పించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

నర్సింహులు కుటుంబానికి ఆర్థిక సహాయం

- మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



మరణించిన నర్సింహులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సదాశివపేట, జనవరి 3, మనం న్యూస్ః సదాశివపేట మండలంలోని వెంకటపూర్ గ్రామపరిధిలో మంగళవారం నాడు విద్యుత్ తీగలు తేగిపడి గ్రామానికి చెందిన నర్సింల అనే వ్యక్తి మరణించాడు. బుదవారం నాడు మరణించిన నర్సింలు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆ కుటుంబానికి పరమర్శించి, లక్ష రూ. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, మండల ప్రెసిడెంట్ రాంరెడ్డి, మునిపల్లి సత్యనారయణ, పాల్గొ న్నారు.

తొగుట మండలంలో మరో మద్యపాన నిషేధ గ్రామం

- నడుం బిగించిన ఘణపూర్ గ్రామస్థులు
- ఫలించిన ఎస్సై రంగకృష్ణ కృషి



మధ్యం నిషేదంపై ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్థులు



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్థులు

తొగుట, జనవరి 3, మనం న్యూస్ః సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘణపూర్ గ్రామంలో మద్యపాన నిషేధానికి ఎస్సై రంగకృష్ణ చేసిన కృషి ఫలించింది. గ్రామంలోని కొందరు యువకులు గ్రామస్థుల సహకారంతో మద్యపాన నిషేధానికి బుధవారం ఎస్సై రంగకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సమక్షంలో అందరి అంగీకారంతో సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా తీర్మాణం చేశారు.మద్యం తాగమని అందరూ కలిసి ప్రతిజ్ఞ చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తొగుట పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యపాన నిషేధంలో ఘణపూర్ 3వ గ్రామమని, కమీషనర్ సూచన మేరకు పోలీస్ శాఖ తరుపున ఈ గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గ్రామంలో మేము సైతం ప్రోగ్రామ్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తామని ఎస్సై రంగకృష్ణ తెలిపారు. కమీషనర్ ఏర్పాటు చేసిన కనువిప్పు అనే కళాబృందం ద్వారా మూఢనమ్మకాలు, మద్యం అమ్మకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైన కొత్త వక్తులు సంచరిస్తే వెంటనే ఫోన్ చేసి తెలపాలని గ్రామస్థులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఈ రోజు నుండి ఎలాంటి మద్యం అమ్మడం, తాగడం నిషేధిస్తున్నామని, మా గ్రామస్థులంతా ఏకగ్రీవంగా తీర్మాణం చేశామని, ఈ రోజునుండి ఎవరైనా మద్యం అమ్మినా, తాగినా చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించనున్నట్లు ప్రమాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామ ప్రజలు, యువకులు, మహిళా సంఘాల మహిళలతోపాటు గ్రామ సర్పంచ్ స్వామి, ఎంపిటిసి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే జయంతిని

జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలి




మాట్లాడుతున్న టిఎస్‌యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు



కార్యక్రమంలో విద్యార్థినిలు

సదాశివపేట, జనవరి 3, మనం న్యూస్ః సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేటలోని ఆర్ ఎంపిఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి కా ర్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సావిత్రిబాయి పూలే సం స్కరణలను కొనియాడారు. మహారాష్ట్రలో 187 సంవత్సరాల క్రితం పరిస్థితులను ఎదుర్కొని సాధించిన విజయాలను తెలియజేశారు. 9 సంవత్సరాలు వయ స్సులో పెళ్లి జరిగిన ఈమె ఎదుర్కొన్న పరిస్థితులను అనుభవంతో సాటి మహి ళాలోకాన్ని ఉద్దరించడానికి ఎంతో కృషి చేశారు. బాలికలను చదవనీయకుండా, ఎదగనీయకుండా ఎన్నో కట్టుబాట్లు ఉన్నప్పటికి వాటిని చేదించి ఉన్నతస్థాయి చేరారు. బాలికలు విద్యాకు సొంత ధనమును హెచ్చించి కృషి చేసింది. బాలికల విద్యాకు సొంత ధనమును హెచ్చించి కృషిచేసింది. సతిసహగమనం, బహు భార్యత్వం వెన్నో రూపుమాపడానికి కృషిచేశారు. టి. మాస్ సదాశివపేట నాయకులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై అనేక దురాగతాలు జరగుతున్నాయి. వాటిని నిర్మూలించి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అంటరాని కులాల వారిలో విద్యద్వారా ఆత్మస్థైర్యం నింపుటకు ఈమె కృషి చేశారు. బాలికలను బ్రతకనిద్దాం-చదువనిద్దాం-ఎదగనిద్దాం అనే నినాదం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



టీకాలు ఇస్తున్న దృశ్యం

చిలిప్‌చెడ్ , జనవరి 3 , మనం న్యూస్ ః చిలిప్చె డ్ మండలంలోని జగ్గంపేట గ్రామం లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు బుదవారం నాడు వేశారు .ఈ సందర్భ ంగా డాక్టర్ వీరారెడ్డి మా ట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యా ధి వ్యాపించడంతో నోట్లో పొక్కులు , పాల ఉత్పత్తి తగ్గుతుందని , అవి నడవ డానికి కూడా ఇబ్బంది పడాతాయన్నా రు.పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు గ్రామాలలో ప్రత్యేక క్యాంపులను నిర్వహించి టీకాలను వెస్తు ్నామ న్నారు.ఈ వ్యాధి వైరస్ వలన వస్తుందని అన్నారు.రైతులు పశువులకు త ప్ప నిసరిగా ఈ టీకాలు వేయిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర దశ రథ్ , ఒఎస్‌ఓలు అరవింద్ , శంకర్ , రైతులు పాల్గోన్నారు.

ఏడుపాయలలో వేలం పాటలు వాయిధా

పాపన్నపేట , జనవరి 3 , మనం న్యూస్ ః ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయలలో మహా శివరాత్రి జాతరలో తదితర వస్తువులను విక్రయించుకోవడం కోసం బుదవారం వేలం పాటలు నిర్వహించారు.ఈ వెలం పాటలు దేవాదయ , దర్మాదయ శాఖల ఆధ్వర్యంలో చేపట్టారు.కాగ ఈ వేలం పాటలో సరియైన వేలం రానందుకు టెండర్‌ను రద్దు చేసినట్లు చైర్మన్ తెలిపారు.తదుపరి మరో సారి వేలం పాటలు నిర్వహిస్తామని తెలిపారు.



వెలం పాట నిర్వహించిన దృశ్యం

ఏకాగ్రతతో లక్ష్యఛేదన సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

సిద్దిపేట రూరల్, జనవరి 3, మనం న్యూస్: సమయపాల, ఏకాగ్రతతో చదివినప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని గుర్రాలగొంది జెడ్పిహెచ్ఎస్ హెడ్‌మాస్టర్ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం నాడు ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో 10వ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో జరుగబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టివిలు, సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. అంతేకాకుండా పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఉండాలని కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ వందశాతం ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఎస్ఎంసి ఛైర్మన్ రాములు, ఉపాధ్యాయులు రాంరెడ్డి, శ్రీనివాస్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు

- సిద్దిపేట రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి



సీసీ కెమెరాల దృశ్యాలు పరిశీలిస్తున్న ఎస్సై

సిద్దిపేట రూరల్, జనవరి 3, మనం న్యూస్: గ్రామాల్లో నేరాల నియంత్రణ, దొంగతనాలను నివారించడానికి సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని సిద్దిపేట రూరల్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారంనాడు లక్ష్మీదేవిపల్లిలో నేను సైతం అనే కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలో పది సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కమీషనర్ సూచనల మేరకు పోలీస్ శాఖ తరుపున ఈ గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కమీషనర్ ఏర్పాటు చేసిన కళాబృందం ద్వారా కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ది ఎల్లవ్వ, ఎంపిటిసి దండు రాజు, నాయకులు పెద్ది బిక్షపతి, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు గోదారంగనాథ స్వామి కల్యాణం

నంగునూరు, జనవరి 3, మనం న్యూస్: మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారంనాడు గోదారంగనాయక స్వామి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఛైర్మన్ కస్తూరి కాశీనాథం తెలిపారు. గోదారంగనాయక స్వామి కళ్యాణం సందర్భంగా ఆలయంలో సిద్దిపేటలోని వి కాసతరంగిణి సభ్యులచే ఉదయం 11 గంటలకు గోదాకళ్యాణం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, గోదారంగనాయక స్వామి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ

కొమురవెల్లి, జనవరి 3, మనం న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ముఖ మండపంలో బుధవారం రోజున మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, కొమురవెల్లి మండల అధ్యక్షులు మేర్గ కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సరం గౌడ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 9 గ్రామాల గౌడ సంఘం నాయకులు, యువకులు పాల్గొని మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్నకు ఎంతో చరిత్రగల దేవాలయం అయినందున గౌడ కులస్థులకు ప్రత్యేకంగా ఒక భవనం ఉండాలని, అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం గీత కార్మిక వృత్తిదారులకు ప్రమాదవశాత్తు జరగరాని దుర్ఘటన జరిగినప్పుడు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, అలాగే ప్రతి గీతకార్మికునికి 50 సంవత్సరాలు దాటిన తర్వాత రూ. 1000 పింఛన్ ఇవ్వడం, కల్లుకు, చెట్లుకు పన్ను రద్దు చేసి గౌడ వృత్తికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ముత్యం నర్సింలుగౌడ్, గౌరవ అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్, ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి రాజుగౌడ్, కార్యదర్శి కొయ్యడ శ్రీనివాస్, కోశాధికారి గురువయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని నర్సింలు, మండల యూత్ కమిటీ సభ్యులు, 9 గ్రామాల గౌడ సంఘం నాయకులు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మేర్గ శ్రీనివాస్‌గౌడ్, మేర్గ నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమాకోరేగావ్ ఘటన హేయం : టీ-మాస్ ఫోరం నాయకులు



దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న టీ-మాస్ ఫోరం నాయకులు

హత్నూర, జనవరి 3 (మనం న్యూస్): రెండు వందల సంవత్సరాలుగా దళితులు నిర్వహిస్తున్న భీమా కోరేగావ్ విజయోత్సవాలను భంగం చేసి దళితులపై దాడులు నిర్వహించిన మహారాష్ట్ర మతోన్మాదుల దుశ్చర్యలు హేయమైనవని టీ-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ కే. రాజయ్య విమర్శించారు. బుధవారం మండలంలోని దౌల్తాబాద్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహం ముందు మతోన్మాదుల దిష్టిబొమ్మను టీ-మాస్ ఫోరం ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ దళితులపై అరాచకాలు చేసిన పీశ్వాల సైన్యాన్ని ఎదిరించి 200 మంది దళితులు వీరమరణం పొందిన రోజుకు సూచికగా కోరేగావ్‌లోని మహర్ విజయోత్సవ స్థూపం వద్ద సభలు జరుపుతుంటే శాంతియుతంగా ర్యాలీ జరుపుతుంటే అది జీర్ణించుకోలేని కొందరు చేసిన దాడిలో ఒకరు మృతి చెందారని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, దళితులకు రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీ-మాస్ ఫోరం నాయకులు బక్క రవి, మీనపల్లి కిషన్ రావ్, వీ. మహిపాల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముత్తరగొల్ల రాజు, జిల్లా నాయకులు గందగల్ల ప్రసాద్, ప్రవీణ్, ఆటోయూనియన్ నాయకులు క్రిష్ణ, పోచయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలిగా మారిన విద్యాధికారిని

సిద్దిపేట రూరల్, జనవరి 3, మనం న్యూస్: నిరంతరం జిల్లాలోని పాఠశాలలపై దృష్టిసారిస్తూ ఏ పాఠశాలలో అయినా సమస్యలుంటే వాటిని పరిష్కారం చేసే వరకు నిద్రపోని జిల్లా విద్యాధికారిని విజయలక్ష్మి ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు బోధించింది. సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా సిద్దిపేట రూరల్ లింగారెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధిస్తూ పాఠ్యాంశాలపై పట్టును ఎలా పెంపొందించుకోవాలో మెలకువలు నేర్పింది. విద్యార్థులకు పాఠాలు చెప్పిన అనంతరం పాఠ్యాంశంపై ప్రశ్నలను అడిగి విద్యార్థుల మేధోసంపత్తి గురించి తెలుసుకుంది. సావిత్రిబాయి పూలే శరీరం మరణించినా మనసు మరణించలేదని, నేటికీ ఆ మహోన్నతురాలు చిరస్థాయిగా నిలిచి పోయిందన్నారు. పిల్లల్లో జ్ఞానజ్యోతిని నింపి వారి జీవితానికి అవసరమయ్యే విలువ లు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించింది. ఈ కార్యక్రమంలో డిసిడిఓ మహతి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ సమాధానాలు తెలుసుకుంటున్న డిఈఓ

చందాపూర్‌లో టీ-మాస్ సర్వే



చందాపూర్‌లో టీ-మాస్ సర్వే నిర్వహిస్తున్న నాయకులు

హత్నూర, జనవరి 3 (మనం న్యూస్): మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో బుధవారం తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక(టీ-మాస్ ఫోరం) ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. జిల్లా కన్వీనర్ కే. రాజయ్య నేతృత్వంలో జరిగిన ఈ సర్వేలో గ్రామస్తులు పలు సమస్యలు వివరించారు. గ్రామంలో తాగునీటి సమస్య, మురికి కాల్వలు, కాలుష్యం, ఉపాధి, శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల స్థితిగతులను వివరించారు. ఈ సర్వే కార్యక్రమంలో గొల్ల, ముదిరాజ్ దళిత వర్గాల ప్రజలు పాల్గొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ-మాస్ ఫోరం నాయకులు బక్కరవి, బీ. మహిపాల్, గ్రామస్తులు సాయమ్మొల్ల శంకరయ్య, కే. యాదయ్య, బీ. దుర్గయ్య, కే. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామ సభ



గ్రామ సభ నిర్వహించిన దృశ్యం

హవేలిఘనపూర్ , జనవరి 3 , మనం న్యూస్ : సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని హవేలిఘనపూర్ సర్పంచ్ మ్యాకల సునిత అన్నారు.బుదవారం మండల కేంద్రం హవేలిఘనపూర్‌లో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయడమే కాకుండా వాటిని ప్రతి ఒక్కరు వాడుకంలోకి తీసుకు రావాలన్నారు.వంద శా తం మరుగుదొడ్లు నిర్మించేందుకు అందరు కృషి చేయాలని అన్నారు.గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గ్రామ సభలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ యాదగిరి ,రైతు సంఘం మండల నాయకులు సాయిలు , వార్డు సభ్యులు శ్రీపాల్ , రాజు , నారాయణ , ఎయన్ఎం , ఆశావర్కర్లు , అంగన్‌వాడి , గ్రామస్తులు పాల్గోన్నారు.

స్వచ్ఛ గ్రామం సాధించడమే లక్ష్యం



స్వచ్ఛ భారత్ రిక్షాలను ప్రారంభిస్తున్న దృశ్యం

రాయికోడ్, జనవరి 3, మనం న్యూస్: మహాత్మాగాంధీ కలలు కన్నా పరి శుభ్ర భారతా వనికి స్వచ్ఛ హస్నాబాద్ గ్రామంగా సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్లతమని హస్నాబాద్ సర్పంచ్ జమ్మికుంట సమ్మమ్మ తెరాస సీనియర్ నాయకులు సలీం అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛ భారత్ గ్రామీణ్ రిక్షాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో గ్రామాలు పరి శుభ్రంగా మారుతున్నాయన్నారు. గ్రామాలు అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రము దే శం అభివృద్ధి జరుతుతాయన్నారు. గ్రామంలోని చెత్తను సేకరించి రిక్షాలతో గ్రా మా చివరిన నిర్మించిన డంపు యార్డులో వెయ్యలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మంజుల ఆనంద్, ఉప సర్పంచ్ అంబయ్య, వార్డ్ మెంబర్ స్వ రూప, కోడూరు సర్పంచ్ యాదప్ప, ఈజీయస్ టీఏ కనరాజ్, వాటర్ షెడ్ జెఈ తుల్జామ్మ, ఏయన్యం సుజాత, ఆశ వర్కర్ అమృత, హస్నాబాద గ్రామస్తులు శామయ్య, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను అరెస్టుచేయడం సిగ్గుచేటు



ఎంఆర్వోకు వినతి పత్రంఅందిస్తున్న దృశ్యం

బోధన్‌టౌన్, జనవరి 3 మనంన్యూస్ : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థపకఅధ్యక్షులు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం సిగ్గుచేటని ఎంఆర్‌పిఎస్ నాయకులు బుధవారం రోజున బోధన్ తహసిల్దార్ గంగాధర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎసిల రిజర్వేషన్, వర్గీకరణ కోరకు మందకృష్ణ మాదిగా ప్రజా సామ్య పద్ధతిలో ఉపవాస దీక్షలు చెస్తుంటే అరెస్టుచేయడం సిగ్గుచేటని వారు అన్నారు. ఎంఆర్‌పిఎస్ ఉద్యమం ప్రజాసామ్య పద్ధతిలో గత 23 సంవత్సరాలుగా ఉద్యమాని కోనసాగిస్తున్నామని కాని ప్రభుత్వం ఉద్యమాని అనిచేవేయడానికి ప్రయత్నం చేస్తుందని వారు అవేదన వ్యక్తం చేశారు.అడ్డకుల తిమ్మప్ప, గంగాధర్, అబ్బయ్య, నర్సింగ్‌రావు, గంగాన్‌నర్సిములు, శంకర్, సాయిలు, బాలమణి, స్వాతి , పోచెట్టి, లాలు, విజయ్, బారత్, వెంకటేశ్వర్లు , నవిన్ తదితరులు ఉన్నారు.

సిర్నాపల్లిలో గ్రామసభ

ఇందల్‌వాయి, జనవరి 3 మనంన్యూస్: ఇందల్‌వాయి మండలం సిర్నాపల్లి గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమాలపై వ్యవసాయాధికారులు నుంచి తగిన సూచనలు తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 24 గంటల కరెంటు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం తెలిపారు. సర్పంచ్ సక్రిబాయి మరియు ఎమ్మార్వో సుధాకర్‌రావు మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న నిర్మాణాలు తొందరగా వేగవంతం చేయాలని, అలాగే ఇంటిపన్ను బిల్లులు, భూసర్వే ఇతర కారణాల వలన సిసి రోడ్లు ఇంకా వాటి గురించి తీర్మానం చేయడం జరిగింది.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

నిజామాబాద్ క్రైం, (రెంజల్): జనవరి 3 మనంన్యూస్: రెంజల్ గ్రామంలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని బాపునగర్‌కు చెందిన ఆర్. సరిత (12) సంవత్సరాలు విద్యార్థిని పాఠశాల రెండవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని బుధవారం ఇంటికి వెళ్తుతానని ప్రిన్సిపాల్‌ను సెలవు కోరగా ఇంకా కొన్ని రోజులలో సంక్రాంతి సెలవులు ఉన్నాయని ఇప్పుడు వద్దని స్కూల్ మధ్యాహ్న సమయంలో మెడపై నుంచి దూకి ఆత్మహత్యకుపాల్పడినట్లు తెలిపారు. విద్యార్థిని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు.

మహిళల విద్యాభివృద్ధే దేశాభివృద్ధి

- టీ-మాస్ జిల్లా కన్వీనర్ కే. రాజయ్య



సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహిస్తున్న టీ-మాస్ నాయకులు

హత్నూర, జనవరి 3 (మనం న్యూస్): మహిళలు విద్యా పరంగా అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని టీ-మాస్ ఫోరం జిల్లా కన్వీనర్ కే. రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని దౌల్తాబాద్‌లో మాతా సావిత్రీ బాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ భారత దేశంలోని అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి జోతిరావ్ పూలే సతీమణి అయిన సావిత్రీ బాయిపూలే మహిళా విద్యా పాఠశాలలు నిర్వహించాలని అన్నారు. దేశంలో మనుధర్మ, చాందస్సవాద విధానాలను కొనసాగిస్తూ మహిళలను అన్ని రంగాల్లో వెనుకబాటుతనానికి గురి చేశారన్నారు. దేశ వ్యాప్తంగా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరొందిన ఆమె జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. నేటి మహిళలు సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకొని మహిళల విద్యా హక్కులపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పీ. శ్రీనివాస్ రావ్, నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు బిక్షపతి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మీనంపల్లి కిషన్ రావ్, సీఐటీయా మండల కార్యదర్శి బక్క రవి, ఎమ్మార్పీఎస్ నర్సాపూర్ తాలుకా ఇన్చార్జ్ కే. నగేష్, సీఐటీయా మండల నాయకులు బీ. మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

చిలిప్‌చెడ్‌లో సావిత్రి బాయి పులే 187 వ జయంతి వేడుకలు



నివాళులర్పిస్తున్న దృశ్యం

చిలిప్‌చెడ్ , జనవరి 3 , మనం న్యూస్ , చిలిప్‌చెడ్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం నాడు సావిత్రి బాయిపులే 187 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆమే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రి బాయి పులే మహారాష్ట్రలోని నయి గావున్ గ్రామంలో 1831 జనవరి 3 జన్మించిందని గుర్తు చేశారు.ఈమే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పని చేసిందన్నారు.ఆమే పాఠశాలలను స్థాపించి సంఘంలో వివక్ష లేకుండా స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు.భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని , రచయిత్రి అని అన్నారు. ఆమే నిమ్మ వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావుపులే బార్య అని అన్నారు. కార్యక్రమంలో బీజేపి మండల ఉపాధ్యాక్షులు కె.మొగులయ్య , యాదవ్ సంఘం ఉపాధ్యాక్షులు మల్లేశం , ఉపాధ్యాయులు రవి , మల్లారెడ్డి ,విద్యార్థులుపాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

- ప్రభుత్వ ఆసుపత్రి పాత భవనాన్ని సందర్శంచిన
- కలెక్టర్ మాణిక్‌రాజ్ కణ్ణన్



సంగారెడ్డి, జనవరి 3, మనం న్యూస్ బ్యూరో: జిల్లా కేంద్రమైన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ మాణిక్యరాజ్ కణ్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు ఆసుపత్రిలో గల పోస్టునేటల్ వార్డులో పేషంట్లతో ఆసుపత్రిలో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ కిట్లు సకాలంలో అందుతున్నాయా లేదా అని వారిని అడిగారు. ఆసుపత్రిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజు గౌడ్‌న ఆదేశించారు. పారిశుధ్య విభుగాంలో షిఫ్ట్‌ల వారీగా ఎంత మంది పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేషంట్ కేర్ ప్రొవైడర్స్ సరిగా లేరని, వారి సంఖ్యను పెంచి రోగులకు సేవలందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఐదు బెడ్‌లకు ఒకరి చొప్పున ఉండేలా చూడాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో ప్రభుత్వ ఆసుప్రతి పాత భవనాన్ని కలెక్టర్ సందర్శించారు పేషంట్లతో పాటు వచ్చే అటెండెంట్స్‌కు వీలుగా ఉండేలా సీటింగ్ అరేంజ్‌మెంట్ చేయలాని కలెక్టర్ ఆదేశించారు. పాత భవనంలో అటెండెంట్స్ వేచి ఉండేందుకు వీలుగా వేయింటింగ్ హాలును ఏర్పాటు చేయాలన్నారు. కార్డియాలజి విభాగపు నిర్మాణపు పనుల పురోగతిని కలెక్టర్ పర్యవేక్షించారు. ఆసుపత్రి ఆధునీరణ(ఫేస్ లిఫ్ట్) పనులు ఈ నెల 26 నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లకు ఆదేశించారు. ఆసుపత్రిలో ప్రారంభానికి సిద్దంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ వెంట ఇంచార్జి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రి, ఆర్ఎంఓ డా. సంగారెడ్డి డా. శశాంక్, డిస్ట్రిక్ క్వాలిటి అస్సరెన్స్ మేనేజర్ రవి, తదితరులు పాల్గొన్నారు.







మధ్యాహ్న భోజన పథకాన్ని సందర్శించిన తెరాస రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి



మధ్యాహ్న భోజనాన్ని సందర్శిస్తున్న దృశ్యం

రామాయంపేట , జనవరి 3 , మనం న్యూస్ ః విధ్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెరాస రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ రెడ్డి అన్నారు. బుదవారం రామాయంపేట ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో ఎలాంటి లోటుపాట్లు ఉన్న సంహించేది లేదని అన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనానికి ఎవరైన దాతలు ఉంటే ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టి విజయలక్ష్మి యాదగిరి , వైస్ ఎంపిపి జిత్తేందర్ గౌడ్ , జేడ్పిటిసి బిజ్జ విజయలక్ష్మి సంపత్ , తదితరులున్నారు.

యాబై శాతం రిజర్వేషన్లు కల్పించకుంటే యుద్ధమే

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



మాట్లాడుతున్న కృష్ణయ్య

సిద్దిపేటటౌన్, జనవరి 03, మనం న్యూస్ ః- జనాభాలో 56 ఉన్నబీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని లేని పక్షంలో యుద్ధమే జరగబోతుందని జాతీయ బీసీ సంక్షేమసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు బీసీలకు యాబై శాతం రిజర్వేషన్లు కల్పించేలే ఒత్తిడి తెచ్చేందుకు బీసీలంతా ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. బుధవారం నాడు జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమంటూ గొప్పలు చెప్పుకోవటం తప్పితే మెజార్టీ శాతం జనాభా ఉన్న బీసీలకు ప్రాధాన్యత కరువైందన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టటమే కాకుండా అది అమలయ్యేలా పోరాటాలు చేసేందుకు ఇదే సరైన సమయమని, బీసీలంతాపార్టీలకు అతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానే బీసీ వర్గానికి చెందిన వారు కావటంతో ఇదే తరుణంగా బీసీలు బిల్లును సాధించుకునేందుకు పోరాటాలు చేయాలని, అవసరమైతే మిలిటెంట్ తరహా పోరాటాలు చేసేందుకైనా వెనుకాడవద్దని, అప్పుడే చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధ్యమవుతాయన్నారు. అప్పులో వాటా ఇస్తున్న ప్రభుత్వాలు అధికారంలో వాటా ఎందుకు ఇవ్వరని,ఇన్నాళ్ళు మిన్నకుండటం మూలంగానే గత 70 యేండ్లుగా ఎంతో నష్టపోయామని, ఇప్పటికైనా మేల్కోకుంటే భవిష్యత్తు తరాలు మరింతగా నష్టపోయే ప్రమాదముందన్నారు. రాజకీయ పార్టీలన్నీ అగ్రకులాల చేతుల్లో ఉన్నందుకే ఏ పార్టీ కూడా బీసీల కోసం ఆలోచించటం లేదన్నారు. ప్రధానిజాతీయ బీసీ కమీషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదా కల్పిస్తేనే తట్టుకోలేని ప్రతిపక్షాలు రాజ్యసభలో అడ్డుకున్నాయని, అలాంటి పార్టీలు బీసీలకు న్యాయం చేస్తాయన్న నమ్మకం లేదన్నారు. మిలిటెంట్ల తీరు పోరాటం అంటే ఆషామాషీగా ఉండొద్దని, రాజస్థాన్‌లో గుజ్జర్లు, గుజరాత్‌లో పటేళ్లు,హర్యానాలో జాట్లు చేసిన పోరాటాల స్ఫూర్తితో యుద్దానికి సిద్దం కావాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్‌లో ఉన్న 36 రాజకీయా పార్టీల్లో ఏ ఒక్క పార్టీ బీసీల కోసం మాట్లాడిన పాపాన పోలేదని, కనీసం బీసీ వర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యులు కూడా మిన్నకుండటం దురదృష్టమన్నారు. జనాభా ప్రాతిపదికన వాటా ఇచ్చినప్పుడే దేశంలో సమైక్యత, సమగ్రత,శాంతి నెలకొంటుందన్నారు. బీసీ జాబితాలోని అనేక కులాలు ఇప్పటికి అత్యంత పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నాయని, విద్య, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో ఇప్పటికి కనీసం చెప్పుకోదగ్గ స్థాయికి కూడా ఎదగలేదన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించటంతో పాటు బీసీలకు ఉద్యోగాల్లోనూ ప్రమోషన్లలోనూ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 50 శాతానికి పెంచటమే కాకుండా రాజ్యాంగ భద్రత కల్పించాలని, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని డిమాండ్‌చేశారు. ఎస్సీఎస్టీ అట్రాసిటి చట్టం మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించేందుకు బీసీ యాక్టు రావాల్సిన అవసరం ఉందని, వీటిని సాధించేందుకు పార్టీలకు అతీతంగా బీసీలు ఏకం కావాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు దరిపల్లి చంద్రం, కొమ్ము ఉమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బదలీపై కాంగ్రెస్ కన్నెర్ర

- ఆగడాలు సాగడం లేదని కలెక్టర్‌ను బదలీ చేయించారు
- జిల్లా కాంగ్రెస్ నాయకులు బట్టి జగపతి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మెదక్ , జనవరి 3 , మనం న్యూస్ ః మెదక్ జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి బదీలి వెనుక మెదక్ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి హస్తం ఉందని జిల్లా కాంగ్రేస్ నాయకులు ఆరోపించారు.బుధవారం మెదక్ పట్టణంలోని స్థానిక అథితి గృహంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ కలెక్టరేట్ స్థల , నిర్మాణంలో కలెక్టర్ ఉప సభాపతి మాట వినలేదని ముఖ్యమంత్రి వరకు వెళ్ళి కొందరు జిల్లాలను అభివృద్ధి చేసే కలెక్టర్‌లను బదీలి చేయించారని అన్నారు.అందులో భాగంగానే మెదక్ జిల్లా కలెక్టర్ బారతి హోలికేరి జిల్లా కేంద్రం ఏర్పాటు అయినప్పటి నుండి అభివృద్ధి దశలో ముందుకు తీసుకువస్తున్నపటికి రాజకీయంగా తమ మాట వినడం లేదని బదీలి చేయించారని వివరించారు.రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా మెదక్ జిల్లాకు జాతీయ అవార్డు తీసుకువచ్చిన ఘనతా జిల్లా కలెక్టర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.స్థానిక జెడ్పిటిపి లావణ్య రెడ్డి గిరిజనుల వద్ద లాక్కున్న భూముల చిట్టాను విప్పేందుకు సన్నద్ధం కాగానే ఉప సభాపతి పద్మా దేవేందర్ రెడ్డి రాజకీయంతో తమ గుట్టు బయట పడకుండా బదీలి పాల్పడ్డారని అన్నారు.జిల్లా కేంద్రం ఏర్పాటులో ప్రజలకు అనువైన స్థలంలో నిర్మించకుంటే కాంగ్రేస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతనిధి మామిళ్ళ అంజనేయులు , హఫీజోద్దిన్ ,ఎస్సి సెల్ అధ్యక్షులు శ్యాం సుందర్, చంద్రమోహన్ గౌడ్ , మిర్జా అహ్మద్ అలిభేగ్ తో పాటు తదితరులున్నారు.

మహిళా ఆశాజ్యోతి సావిత్రిబాయ్ పూలే

- తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్
- తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన సావిత్రిబాయిపూలే
- నూతన చరిత్రకు నాంది పలికిన సంఘ సంస్కర్త
- చిట్కుల్ పాఠశాల మహిళా అధ్యాపకులకు సన్మానం



మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న జడ్పిటిసి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

పటాన్ చెరున్యూస్ (03 మనం న్యూస్) ః పటాన్ చెరు పరిధిలోని చిట్కుల్ గ్రామంలో మహిళల ఆశాజ్యోతి, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక రుగ్మతలపై పోరాడిన యోధురాలు సావిత్రిబాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా చిట్కుల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్లోని మహిళా అధ్యాపకురాళ్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళలు అభివృద్ధి చెందుతారని బలంగా నమ్మిన మహనీయురాలు సావిత్రిబాయ్ పూలే అని కొనియాడారు. తన భర్త జ్యోతిరావ్ పూలేతో కలసి దేశంలోనే తొలిసారిగా 1848 జనవరి 1న పూణేలో బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, బాలిక విద్యకు నాంది పలికారని అన్నారు. మహిళల హక్కుల కోసం సామాజిక ఉద్యమం నడిపిన సంఘసంస్కర్త సావిత్రిబాయ్పూలే అని కొనియాడారు. దేశంలోనే విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన ఆమె, తన జీవితకాలంలో 58పాఠశాలలను ఏర్పాటు చేయడం చరిత్ర సృష్టించిందని చెప్పారు. అనాథలు, ఆడపిల్లలు, గర్భిణీలు, వితంతువులకు తన జీవితకాలం సేవ చేసి, వారి అభ్యున్నతికి కృషి చేశారని అంటరానితనంపై పోరాటం జరిపారని వెల్లడించారు. అప్పట్లోనే పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఘనత సావిత్రిబాయ్ పూలేదని కొనియాడారు. తన భర్త చనిపోయిన తరువాత ఆయన చితికి నిప్పు పెట్టి నూతన చరిత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అటువంటి మహనీయురాలిని నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. నేటి మహిళా అధ్యాపకురాళ్లు, విద్యార్థులు సావిత్రి బాయ్ పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకునడవాలని సూచించారు. ఆమె జయంతి సందర్భంగా చిట్కుల్గ్రామంలో ఉన్న పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయురాళ్లను సన్మానించుకోవడం చాలా సంతోషకరమని స్పష్టం చేశారు. సావిత్రి బాయ్ పూలే ఆశయసాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో చిట్కుల్ సర్పంచ్ రవీందర్, సుగుణ , గోవర్ధన్ రెడ్డి, ,నిజాముద్దిన్ బాబా, సాయి, కుమార్ ,షకీల్ ,దీపక్ గౌడ్ ,డిడి సాయి, ,తదితరులు పాల్గొన్నారు.

త్వరలో షాదిఖాన పునర్నిర్మాణం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- షాదీఖానాను పరిశీలించిన ఎమ్మెల్యే
- ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం



షాదిఖానాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పటాన్ చెరు న్యూస్ (03 మనం న్యూస్) ః పటాన్ చెరు పట్టణంలో ఉన్న మైనార్టీ షాదిఖాను మహర్ధశపట్టనుంది. శిధిలావస్థకు చేరుకున్న దీనిని పునర్ నిర్మించేందుకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చర్యలు చేపట్టారు. ఇందులో బాగంగా ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలసి షాదిఖానును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ శిధిలావస్థకు చేరకున్న షాదిఖాను కూల్చివేసి, అన్ని హంగులతో పునర్మించనున్నట్లు తెలిపారు. అన్ని వసతులతో, విశాలంగా, శుభకార్యాలకు అనువుగా ఉండే విధంగా నిర్మిసా ్తమన్నారు. షాదిఖాను పరిశీలించి అనంతరం ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అ ది కా ర ు ల తో చర్చించారు. దీనికి స ం బ ం ధ ి ం చి న ఎస్టిమేషన్లు తయారు చేయాలని సూచించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ మోహన్ రెడ్డి, డిప్యూటి వెంకట రమణ తదితరులు ఉన్నారు.